RNI Regd No. 06225/99

# మహా వినాశనం వైపు వెళుతోన్న పరిస్థితుల్ని చూసి విపరీతమైన బాధ వేస్తోంది

"స్థూల వాయుమండలము, సూక్ష్మ వాతావరణము ఈ రోజులలో ఎంత విషాక్తమైపోయాయి అంటే,

- మానవ సభ్యత మాత్రమే కాక,
  అసలు అస్థిత్వమే ప్రమాద పరిస్థితుల్లో ఉంది.

-- భవిష్యత్తు అంధకారమయంగా ఉంది.

* పృథ్వి చుట్టూవున్న వాయువు, నీరు, భూమి అన్నీ విషపూరితమైపోయాయి.

-- వైజ్ఞానికుల కౌశలముతో పాటు అర్థ లోలుపత కలిసిపోవటము వలన, యాంత్రీకరణ వలన అన్ని చోట్ల బలహీనత, రుగ్మత, అకాల మృత్యువు తాండవిస్తున్నాయి.

-- ఇంకొక వైపు జన సంఖ్య విస్ఫోటనం భయపెడుతోంది.
వీరు ఎక్కడ ఉంటారు? ఏమి తింటారు?

- ఈ ప్రమాదాలన్నీ పృథ్విని మెల్ల మెల్లగా నరకం చేసి వేస్తున్నాయి.

- భగవంతుని సర్వోత్తమ సృష్టి అయిన భూమి
  ఈ విధంగా నరకంగా మారటం బాధాకరమైన విషయం!

-- మహా వినాశనం వైపు వెళుతోన్న పరిస్థితుల్ని చూసి
విపరీతమైన బాధ వేస్తోంది.

-- స్వామి సర్వేశ్వరానంద
(ఆత్మకథ నుండి)

2019 నాటికి ఈనాటి స్కూళ్ళు, కాలేజీలు, బ్యాంకులు ఉండకపోవచ్చు
తద్వారా భూమి స్వర్గంగా మారుతుంది
లేదా మానవజాతి భూమి మీద నుండి ఎగిరిపోవచ్చు

# స్వర్ణయుగము

నూతన యుగపు మాసపత్రిక



చివరి చేప కనుమరుగు అయినప్పుడు
చివరి నది విషపూరితం అయినప్పుడు
చివరి చెట్టు కోతకు గురైనప్పుడు మాత్రమే
డబ్బును తినలేము అని మానవాళి గుర్తిస్తుంది

హారీ పి.ఎస్.
అమెరికా పర్యావరణవాది

రూ. 50.00 ఫిబ్రవరి 2015 (110)

## విషయ సూచిక


✧ మానవజాతి అస్థిత్వానికే ముప్పుగా మారిన ఈనాటి మన జీవిత విధానం ... 4

✧ ప్రపంచ జనాభా తగ్గుముఖం పట్టడానికి కారణం ఈనాటి ఆర్థిక విధానాలే ... 14

✧ ప్రపంచ దేశాల యొక్క జనాభా జనసాంద్రత, జనాభా వృద్ధి రేటు వివరాలు ... 19

✧ మన ఆర్థిక విధానాలు ఇదే విధంగా కొనసాగితే మానవజాతి అస్థిత్వమే ఇంక ఉండదు ... 32

✧ మానవజాతిని రక్షించగలిగే ఏకైక ఫార్ములా గాయత్రీ మంత్రము (యోగ విద్య) ... 40



సంపుటి - 10 సంచిక - 2

స్వర్ణయుగము మాసపత్రిక

సంవత్సర చందా : రూ. 500.00

కంట్రిబ్యూషన్ 1000.00

ఫోన్ నెం. : 08816 - 241359

90106 47325

చందా పంపించవలసిన చిరునామా :

పి సీతారాముడు

కోమటిగుంట, సీసలి (పోస్టు),

కాళ్ళ మండలం, ప.గో. జిల్లా - 534 237.

ఆంధ్రా బ్యాంక్, భీమవరం బ్రాంచ్ ఎకౌంట్

నెం. 00461 00110 20050

IFSC Code : ANDB 0000046

Printed and Published by P. Sita Ramudu and Printed at Akhanda Gurusatta Printers, Komatigunta and Published at Komatigunta, Kalla Mandal, W.G. Dt., A.P.

Editor : P. Sita Ramudu






ఈ దిగువ పరిజనుల సౌజన్యముతో ఈ సంచిక వెలువడినది

| | |
|---|---|
| శ్రీమతి కె. తేజా జగన్నాథరావు | హైదరాబాద్ |
| శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె |
| శ్రీమతి జి. జయప్రద | హైదరాబాద్ |
| శ్రీమతి ఏ. శ్రీలక్ష్మి | హైదరాబాద్ |
| శ్రీ జి. చెన్నకేశవరావు | ఉండవల్లి సెంటరు |

పై పరిజనులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు

గురు సీతారామ్

# మానవజాతి అస్థిత్వానికే ముప్పుగా మారిన ఈనాటి మన జీవిత విధానం

మానవజాతి యొక్క భవితవ్యత గురించి మూడు రకాల హెచ్చరికలు చాలా ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

**ఒకటి ఏమిటంటే,**

పరమ గురువుల తరపున మాస్టరుగారు చేసిన హెచ్చరిక,

"Humanity remains,
but humans may go"

మానవత్వము నిలిచివుంటుంది,
కానీ మనిషి కనుమరుగు కావచ్చు!

**రెండవది ఏమిటంటే,**

పర్యావరణవేత్తలు చేస్తోన్న హెచ్చరిక.

వాతావరణ కాలుష్యాన్ని అరికట్టండి.
లేకపోతే మానవజాతి యొక్క అస్తిత్వమే ఉండదు!

**మూడవది ఏమిటంటే,**

రాజకీయవేత్తలు చేస్తోన్న హెచ్చరిక,

పిల్లల్ని కనండి!
లేకపోతే అభివృద్ధి నిలిచిపోతుంది.



పై రెండు హెచ్చరికల్ని మనం ఏదో ఒక రూపంలో వింటూనే ఉన్నాం.

మనుష్యుల్లో స్వార్థం పెరిగిపోతోంది,

మానవత్వం నశిస్తోంది,

వినాశకాలే విపరీత బుద్ధిః, అంటూ ఈనాటి మానవజాతి యొక్క పోకడలు గురించి మనం తరచుగానే వింటూవుంటాం.

వాతావరణ కాలుష్యం పెరిగిపోతోంది,

గ్లోబల్ వార్మింగ్ పెరిగిపోతోంది,

ఋతువులు గతి తప్పుతున్నాయి,

అందుకే ప్రకృతి వైపరీత్యాలు పెరిగిపోతున్నాయి అనే వాక్యాలూ మనం చాలా తరచుగానే వింటూవుంటాం.

కానీ "పిల్లల్ని కనండి!" అంటూ రాజకీయవేత్తలు చేస్తోన్న మూడవ హెచ్చరికే మనకు చాలా క్రొత్తగా అనిపిస్తుంది.

వాస్తవానికి ఈ హెచ్చరిక క్రొత్తది ఏమీ కాదు.

జపాన్, ఆస్ట్రేలియా, రష్యా, జర్మనీ, రుమేనియా వంటి దేశాలలో ఈ హెచ్చరిక ఎప్పటి నుండో వినిపిస్తోంది.

కానీ మన దేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు నోటి వెంట ఈ హెచ్చరిక రావడం మాత్రం చాలా ఆశ్చర్యాన్ని కలిగించేదే.

"ఎక్కువ మంది పిల్లల్ని కనండి!" అనేది ఇటీవల మన దేశంలో రెండు కోణాలలో వినిపిస్తోంది.

ఒకటి ఏమిటంటే, దేశంలో ముస్లిమ్స్ శాతం పెరిగిపోతోంది కాబట్టి, హిందువులు కూడా ముస్లిమ్స్‌లాగానే ఎక్కువ మంది పిల్లల్ని కనాలి అనేది.

రెండవది ఏమిటంటే, దేశంలో సంపదను వృద్ధి చేయడానికి జనాభాను పెంచాలి అనేది.

ఈ రెండవ కోణానికి సంబంధించి, 18.1.15 న పశ్చిమగోదావరి జిల్లా శెట్టిపేట, తాళ్ళపాలెం గ్రామాల్లో పాదయాత్ర చేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఉపన్యాసాన్ని ఈ దిగువన ఒకసారి పరిశీలిద్దాం.

**(ప్రారంభం .......)**

"రాను రాను జనాభా సంఖ్య తగ్గిపోతోంది.
నేను కూడా ఒక అబ్బాయితోనే సరిపెట్టుకున్నాను.
ఒకప్పుడు దాని వల్ల లాభమే. నష్టమేమీ రాలేదు.

❀ "కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి.
జనాభా తగ్గిపోతోంది.

-- చాలామంది ఇప్పుడు పిల్లల్ని కనడం లేదు.

-- చదువుకున్నవాళ్లు అయితే చాలా మంది పెళ్లిళ్లే చేసుకోవడం లేదు.

-- కొంత మంది పెళ్లిళ్లు చేసుకున్నా,
"ఎందుకొచ్చిన పిల్లలు, వచ్చిన డబ్బులతో ఎంజాయ్ చేద్దాం" అనుకొని కొంతమంది పిల్లల్ని కనకుండా ఉంటున్నారు.

❀ "ఆంధ్రప్రదేశ్‌లో ఏటా తొమ్మిది లక్షల మంది మరణిస్తూవుంటే,
మరో తొమ్మిది లక్షల మంది పుడుతున్నారు.

-- ఇంకొన్ని రోజులు పోతే చనిపోయేవారి సంఖ్య పెరుగుతుంది.
పుట్టే వారి సంఖ్య తగ్గుతుంది.

-- అప్పుడు మన ఊళ్లో అంతా ముసలివాళ్లే కనిపిస్తారు.



❀ ఈ రోజు జపాన్‌లో అదే జరిగింది.
ఆ దేశంలో అంతా ముసలివాళ్లే.
జపాన్‌లో చిన్న పిల్లలు పూర్తిగా లేకుండా పోయే పరిస్థితి ఏర్పడింది.

❀ అందుకే ఇప్పుడు మళ్లీ ఆలోచిస్తున్నాను.
వీలయితే ఒకరిద్దరిని ఎక్కువగా పుట్టిస్తే నష్టం లేదు.
కానీ, అసలు పిల్లలు లేకుండా ఉండడం మంచిది కాదు.

-- అందుచేత ఇప్పుడు పిల్లల్ని కనాల్సిన అవసరం వచ్చింది.
పిల్లలు లేకపోతే సమాజమే ఉండదు.
అందరూ ముసలివాళ్ళు అయిపోతే, కష్టపడేవాళ్ళు ఉండరు.

-- అదే జరిగితే ఇప్పుడున్న సంపదను రెట్టింపు చేయడం సాధ్యం కాదు"

**(......... ముగింపు)**

ముఖ్యమంత్రి చేసిన ఈ ప్రసంగం సందర్భంగా 19.1.15 న ఆంధ్రజ్యోతి దినపత్రికలో జపాన్‌లోని పరిస్థితి గురించి ఒక విశ్లేషణ వెలువడింది. దానిని ఈ దిగువన ఒకసారి పరిశీలిద్దాం.

**(ప్రారంభం .........)**

మీరు జపాన్‌లో ఒక గంట అటూ ఇటూ తిరిగారనుకోండి! అక్కడ వృద్ధుల సంఖ్య చాలా ఎక్కువ అనే సంగతి స్పష్టంగా తెలిసిపోతుంది! యువత సంఖ్య చాలా తక్కువ అనీ అర్థమైపోతుంది!

❀ జపాన్ అంతటా ఇదే పరిస్థితి!
ఆ దేశం ముందు ఉన్న అతి పెద్ద సవాల్ కూడా ఇదే!

నిగెటా ప్రాంతంలోని ఒక స్కూల్లో ఒకప్పుడు విద్యార్థుల సంఖ్య 125.
మరి ఇప్పుడో! కేవలం ఆరు.

అక్కడ 65 ఏళ్లు పైబడిన వారి సంఖ్య పెరుగుతూ,
14 ఏళ్ల లోపు బాలల సంఖ్య క్షీణిస్తోంది.

ఈ సమస్యకు పరిష్కారం పార్లమెంటులోనో, పరిశ్రమలు, కంపెనీల్లోనే లేదు! జపాన్‌కు పడకగదే పెద్ద సమస్య! అక్కడ స్త్రీ పురుషుల కలయికే అతి తక్కువ. కలిసినా పిల్లల్ని కనడం అతి స్వల్పం.

అందుకే భూమి మీద అతి తక్కువ సంతానోత్పత్తి ఎక్కడ అంటే,
జపాన్‌లోనే!

ఇక సగటు ఆయుః ప్రమాణం 83 ఏళ్లు.
ప్రపంచంలోనే ఇది అత్యధికం.

కానీ, సంతాన సాఫల్య శాతం చాలా తక్కువ.

❋ 50 ఏళ్లు ఉన్న ప్రతి ముగ్గురు పురుషుల్లో ఒకరు, 40 ఏళ్లున్న ప్రతి ఐదుగురు మహిళల్లో ఒకరు బ్రహ్మచర్యంలో ఉండిపోతున్నారు.

-- ఫలితంగా జనాభా పడిపోతోంది.

-- ఒక్క 2013 లోనే 2,84,000 మేర పడిపోగా,
నిరుడు ఏప్రిల్ నాటికి జనాభా 12.71 కోట్లుగా నమోదైంది.

-- ఇది 2003 నాటి జనాభాతో సమానం.

❋ అంటే జనాభాపరంగా జపాన్ 11 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నమాట.

1950 తో పోలిస్తే ఇప్పటి జనాభా 52 శాతం మాత్రమే ఎక్కువ.

ఇక ప్రస్తుత జనాభాలో 65 ఏళ్లు పైబడినవాళ్లు 3 కోట్ల పైమాటే!

❋ దేశంలో ఇంత మంది వృద్ధులు ఉండటమూ చరిత్రలో ఇదే తొలిసారి.
అదే సమయంలో 14 ఏళ్లలోపు చిన్నారుల సంఖ్య 1.65 కోట్లు మాత్రమే.



❋ జపాన్‌లో ఇదే పరిస్థితి కొనసాగితే,
ఏడాదికి పది లక్షల జనాభా తగ్గుతుంది అని అంచనా.
అంటే 2060 నాటికి ఈ సంఖ్య 8.7 కోట్లకు పడిపోతుంది.

-- వారిలోనూ సగం 65 ఏళ్లు పైబడిన వృద్ధులే ఉంటారట!

❋ జపాన్‌లో జనాభా పడిపోవడానికి ప్రధాన కారణం యువత సెక్స్‌పై పూర్తిగా ఆసక్తి కోల్పోవడమే.

-- ఒక సర్వే ప్రకారం 16-24 ఏళ్ల వయస్కులైన యువతలో
45 శాతం అమ్మాయిలకు,
25 శాతం అబ్బాయిలకు సెక్స్ అంటే అయిష్టం.

-- వారంతా 'బ్రహ్మచర్య జాడ్యం' (సెలిబసీ సిండ్రోమ్) తో బాధపడుతున్నారు.

❋ లైంగికాసక్తిపై 2005 నాటి అధ్యయనంలో 60 శాతం యూనివర్సిటీ విద్యార్థులు సెక్స్ అంటే ఇష్టమని చెబితే,
2012 లో అది 47 శాతానికి పడిపోగా,
ఇప్పుడు మరింత దిగజారింది.

❋ 'దానికి' బదులు ఆన్‌లైన్‌లో అశ్లీల దృశ్యాలు చూడడం,
'నింటెండో లవ్ ప్లస్' గేమ్ పేరిట కంప్యూటర్లో ఓ గర్ల్‌ఫ్రెండ్ బొమ్మ గీసుకుని, దానితో ఊహల్లోనే డేటింగ్ చేస్తారు.

శ్రీ ఇలాంటి వారిని 'హికికోమోరీ' అంటారు.
వీళ్లు గది దాటి బయటకు రారు.
కనీసం తల్లిదండ్రులతోనూ మాట్లాడరు.

ఇలాంటి పది లక్షల మందికి పైగా ఒంటరి పక్షులను జనజీవన స్రవంతి లోకి తేవడానికి 'అద్దె సోదరి' పేరిట ప్రభుత్వమే ఒక కార్యక్రమం చేపట్టింది.

❁ పెళ్లి చేసుకుంటే ఖర్చులు భరించలేము అన్నది అబ్బాయిల ఆవేదన.

-- పెళ్ళి అంటే కెరీర్‌కు ఫుల్‌స్టాప్ పెట్టడమే అన్నది అమ్మాయిల ఆందోళన.

శ్రీ వెరసి, ఆర్థిక, సాంస్కృతిక ఇబ్బందులతో జపాన్‌లో పెళ్లిళ్లే తగ్గిపోయాయి.

***ఈ ఇబ్బందులకు అసలు కారణం ఏమిటంటే,***

1990 నుంచీ జపాన్‌లో జీతాలు స్తంభించిపోగా
ఖర్చులు దారుణంగా పెరిగాయి.

కాబట్టే "పెళ్లంటే నూరేళ్ల మంట" అనుకుంటూ
వైవాహిక జీవితంపై అంతులేని విముఖత పెంచుకుంటున్నారు.

**(........ ముగింపు)**

❁ జపాన్ ఆర్థికంగా బాగా అభివృద్ధి చెందిన దేశం.
ప్రపంచంలోని జి-7 (ధనిక దేశాల) కూటమిలో జపాన్ సభ్యురాలు.

-- 2012 వరకు అమెరికా తరువాత ప్రపంచంలోని రెండవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ జపాన్ దేశానిదే.

-- 2012 లో ఆ రెండవ స్థానానికి చైనా ఎగబ్రాకితే,
ఇప్పటికీ జపాన్ మూడవ స్థానంలో ఉంది.

శ్రీ అటువంటి సుసంపన్న దేశంలో "ఆర్థిక" కారణాలతో ప్రజలు వైవాహిక జీవితానికి, కుటుంబ వ్యవస్థకు దూరంగా ఉంటున్నారు అంటే,

-- ఈనాటి ఆర్థిక విధానాలు యొక్క డొల్లతనం అర్థమౌతోంది కదా!

పెళ్ళి చేసుకుని పిల్లాపాపలతో హాయిగా జీవించలేని పరిస్థితి ఉంటే,
ఇంక అదేం ఆర్థిక ప్రగతి?

సుమతీ శతకం ప్రకారం అది అసలు ఆర్థిక ప్రగతి కానేకాదు.



ఎప్పుడు సంపద కలిగిన అప్పుడు బంధువులు వత్తురది ఎట్లనినన్
తెప్పలుగ చెరువు నిండిన కప్పలు పదివేలు వచ్చుగదరా సుమతీ!

సంపద పెరిగితే, పిల్లాపాపలు పెరగాలి.
బంధువులు పెరగాలి.

ఇప్పటి వరకూ ప్రపంచ జనాభా అదే విధంగా పెరిగింది కూడా.

❁ 18 వ శతాబ్దంలో పారిశ్రామిక యుగం ప్రారంభం అయిన తరువాత ప్రపంచం యొక్క సంపద చాలా వేగంగా పెరిగింది.

-- దానితో పాటే ప్రపంచ జనాభా కూడా చాలా వేగంగా పెరిగింది.

కానీ ఇప్పుడు ప్రపంచంలో సంపద పెరుగుతూ ఉన్నప్పటికీ,
మానవజాతి యొక్క అస్తిత్వమే ప్రశ్నార్థకంగా మారింది.

శ్రీ ఒక విధంగా ఇప్పుడు ప్రపంచంలో పెరుగుతోన్న "సంపదే"
మానవజాతి యొక్క ఉనికిని తుదముట్టించేదిగా తయారవుతోంది.

మన పురాణాలలో రాక్షసులు చేసిన తపస్సు గురించి మనం వింటూ వుంటాం.

❁ వాళ్ళు బ్రహ్మ (క్రియేటివిటీ) గురించి.
లేదా శివుడు (కాలాన్ని వినియోగించుకోవడం) గురించి బాగా తపస్సు చేసి అనేక వరాలు పొందుతారు.

-- ఆ వరాలతో ప్రపంచాన్ని ఆక్రమిస్తారు.

చివరకు అదే వరాల వలన నాశనం అవుతారు.

శ్రీ పొందిన వరాలను స్వార్థానికి వినియోగిస్తే,
ఎవరికైనా అదే ఫలితం లభిస్తుంది.

❀ 17 వ శతాబ్దం తరువాత పాశ్చాత్య దేశాల యొక్క నేతృత్వంలో మానవ జాతి ఇటు క్రియేటివిటీని (బ్రహ్మను),

-- అటు కాలాన్ని (శివుడు) ఉపయోగించుకుని (తపస్సు చేసి) "ఆధునిక విజ్ఞానం" అనే వరాన్ని పొందింది.

దీనితో 18 వ శతాబ్దంలో పారిశ్రామిక యుగం ప్రారంభం అయింది.

❀ కానీ మానవజాతి ఈ ఆధునిక విజ్ఞానాన్ని రాక్షసులులాగా పూర్తిగా స్వార్థానికే ఉపయోగించుకుంటోంది.

***దానికి అది పెద్ద ఉదాహరణ ఏమిటంటే,***

18 వ శతాబ్దంలో ఆధునిక విజ్ఞానంతో శక్తివంతమైన దేశాలుగా ఆవిర్భవించిన పాశ్చాత్య దేశాలు ప్రపంచం మొత్తాన్ని ఆక్రమించాయి.

❀ ఆధునిక విజ్ఞానం ఆవిర్భావం తరువాత
మానవ సమాజంలో ప్రాచుర్యం పొందిన ఆర్థిక విధానాలు,
విద్యా విధానం ఈ రెండూ కూడా మనిషిలో స్వార్థాన్నే ప్రేరేపిస్తున్నాయి.

-- మనిషి యొక్క జీవిత విధానం పూర్తిగా స్వార్థపూరితం అయిపోయింది.

శ్రీ ఈనాటి మన జీవిత విధానంలో
ఆత్మీయ భావనలు, త్యాగ భావనలు లుప్తమైపోతున్నాయి.

-- అందుచేత సహజంగానే వైవాహిక జీవితం మీద, కుటుంబ వ్యవస్థ మీద మానవజాతికి ఆసక్తి కూడా తగ్గిపోతోంది.

-- మనుష్యుల్లో ఆత్మీయ భావనలు లోపించినప్పుడే వాళ్ళకు వైవాహిక జీవితం బరువు అనిపిస్తుంది.

-- త్యాగభావనలు లోపిస్తే కుటుంబ వ్యవస్థ బంధనంగా తయారవుతుంది.



❀ కుటుంబ సభ్యుల్లో ఆత్మీయ, త్యాగభావనలు ఉంటే,
ఎంత లేమిలో అయినా ఆ కుటుంబం చాలా ఆనందంగా జీవిస్తుంది.

ఆధునిక జీవిత విధానంలో ఒక వైపు మనుష్యుల మనస్తత్వంలో వచ్చిన మార్పు యువతను వైవాహిక జీవితానికి దూరంగా నెడుతూ ఉంటే,

ఇంకొక వైపు మన ఆర్థిక విధానాలు కూడా యువతను పెళ్ళి అంటే భయపడేలాగా చేస్తున్నాయి.

❀ ఒకప్పుడు కనీస అవసరాలు అయిన "కూడు, గుడ్డ, నీడ"కు లోటు లేకుండా ఉంటే చాలు అనే భావన సమాజంలో ఉండేది.

-- కానీ ఇప్పుడు విలాసవంతమైన జీవితం సమాజానికి ఆదర్శంగా ఉంది.

అధిక వేతనాలతో కూడిన ఉద్యోగం వస్తే తప్ప ఈ విలాసవంతమైన జీవితం సాధ్యం కాదు. అటువంటి ఉద్యోగాలు కేవలం 15 లేదా 20 శాతం మందికే సాధ్యం అవుతుంది.

మిగతా అధిక శాతం యువత ఆ విలాసవంతమైన జీవితం గురించి ఎదురుచూస్తూ, పెళ్ళిళ్ళకు దూరంగా ఉంటున్నారు.

అందుచేతనే ప్రపంచంలో సంపద పెరుగుతూ ఉన్నప్పటికీ,
జనాభా వృద్ధి రేటు చాలా వేగంగా క్షీణిస్తోంది.

❀ ఈ జనాభా తరుగుదల సమస్య ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది.

ఆధునిక జీవిత విధానం కారణంగా ఏర్పడుతోన్న ఈ సమస్యను అర్థం చేసుకునే ముందు ప్రపంచ దేశాల యొక్క జనాభా, వాటి తీరు తెన్నులు గురించి కూడా తదుపరి పేజీల నుండి కొంచెం అవగాహన చేసుకుందాం.

❀❀❀

# ప్రపంచ జనాభా తగ్గుముఖం పట్టడానికి కారణం ఈనాటి ఆర్థిక విధానాలే

చైనా, భారతదేశం మొదలైన అభివృద్ధి చెందుతోన్న దేశాలలో జనాభా బాగా పెరిగితే, వాళ్ళకు "కూడు, గుడ్డ, నీడ" లాంటి కనీస అవసరాలను కూడా కల్పించడం కష్టం అవుతుంది అని ప్రభుత్వాధినేతలు కుటుంబ నియంత్రణ పాటించమని ఒకప్పుడు నెత్తీ నోరూ కొట్టుకునేవారు.

- జనాభా వృద్ధిని అరికట్టడానికి చైనాలో ఒకే బిడ్డను కనాలి అనే నిర్బంధాన్ని అక్కడి పాలకులు ప్రవేశపెట్టారు.
- మన దేశంలో ఇద్దరు పిల్లలతో కుటుంబ నియంత్రణను పాటించాలని,
- -- ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే, అటువంటి వ్యక్తులు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హులు అవుతారు లాంటి నిబంధనలను తీసుకుని వచ్చారు.

అమెరికా, కెనడా, బ్రిటన్ లాంటి అభివృద్ధి చెందిన దేశాలలో జనాభా నియంత్రణకు ఇటువంటి నిబంధనలు ఏవీ లేవు.

ఎందుకంటే, అక్కడి ప్రజల కనీస అవసరాలకు ఏ కొరతా ఉండదు.

ఇప్పటికీ అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాలలో చాలా కుటుంబాలలో ముగ్గురు, నలుగురు పిల్లలు ఉంటూవుంటారు.

కానీ ఇప్పుడు సడన్‌గా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి "ఎక్కువ మంది పిల్లల్ని కనండి!" అని ఉద్బోధించారు అంటే,



బహుశా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే సంపన్న రాష్ట్రంగా మారిపోయివుండాలి.

రాష్ట్రంలోని ప్రజలందరికీ కనీస అవసరాలకు ఏ లోటూ లేకుండా ఉండివుండాలి.

- కానీ అటువంటి ఆనందకరమైన పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరు అని ప్రభుత్వం చేస్తోన్న సంక్షేమ కార్యక్రమాలే చెబుతున్నాయి కదా!

రూపాయికే కిలో బియ్యం,
వృద్ధాప్య ఫించన్లు,
ఆరోగ్య శ్రీ,
వ్యవసాయ ఋణాల మాఫీ

ఇటువంటి సంక్షేమ పథకాలు అన్నీ రాష్ట్ర జనాభాలోని 80 శాతం మంది పేదవారికి సేవ చేయడానికి ఉద్దేశించినవే కదా!

- రాష్ట్రంలో ఇంత మంది అల్పాదాయ వర్గాలు వారు ఉన్నప్పుడు ఇంకా జనాభా పెరగటం ఎందుకు?

అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే,
ఇప్పటికీ మన దేశంలో జన సాంద్రత చాలా ఎక్కువే కదా!

- అమెరికాలో చ. కిలోమీటర్‌కి జనాభా 34 మంది ఉంటే,
  చైనాలో చ. కిలోమీటర్‌కి జనాభా 145 మంది ఉన్నారు.
  మన దేశంలో చ. కిలోమీటర్‌కి జనాభా 386 మంది ఉన్నారు.
- అంటే అమెరికా కంటే మన దేశంలో జన సాంద్రత 11 రెట్లు ఎక్కువ.

మరి ఇప్పటికే ఇంత జనసాంద్రత ఉంటే,
ఇంకా జనాభాను పెంచుకోవడం ఎందుకు?

రాష్ట్రంలోని అధిక శాతం ప్రజలు కనీస అవసరాలను తీర్చుకోవడానికి ఇబ్బంది పడుతోన్న తరుణంలో,

శ్రీ మన ప్రభుత్వాధినేతలు "ఎక్కువ మంది పిల్లల్ని కనండి" అని ఉద్బోధించ డానికి అసలు కారణం ఏమిటంటే,

-- వాళ్ళ యొక్క అధికారాన్ని నిలబెట్టుకోవడం అంతే.

పరిపాలన సజావుగా సాగాలి అంటే, ప్రభుత్వానికి ప్రజల నుండి పన్నుల రూపంలో ఆదాయం సమృద్ధిగా వస్తూవుండాలి.

ఈనాటి ఆర్థిక విధానాలలో ప్రజలు ఎంత ఎక్కువగా ఖర్చు చేస్తే,
ప్రభుత్వానికి అంత ఎక్కువగా ఆదాయం వస్తుంది.

అందుచేత ఎంత ఎక్కువ మంది జనాభా ఉంటే,
అంత ఎక్కువగా పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది.

☆ అందుచేత ఎంత ఎక్కువ జనాభా ఉంటే, ఆర్థికాభివృద్ధికి అంత మంచిది అనే సిద్ధాంతం ఇటీవలి కాలంలో బాగా ప్రాచుర్యాన్ని పొందుతోంది.

రానున్న కాలంలో చైనా, భారతదేశం యొక్క ఆర్థిక వ్యవస్థలు అమెరికా ఆర్థిక వ్యవస్థను మించిపోతాయి అనే అంచనాలకు కారణం కూడా ఈ రెండు దేశాలలోని అధిక జనాభాయే.

☆ అధిక జనాభా వలన ప్రభుత్వానికి వచ్చే పన్నుల ఆదాయాన్ని ప్రభుత్వాధి నేతలు ఆకాంక్షిస్తున్నారుకాని, అధిక జనాభా వల్ల సామాన్య మానవుడు పడే ఇబ్బందుల్ని వాళ్ళు పరిగణలోకి తీసుకోవడం లేదు.

అయినా ప్రజలు మరీ అంత మూర్ఖులు కాదుకదా!
రాజకీయవేత్తలు పిల్లల్ని కనమని చెబితే, వీళ్లు కనేస్తారా ఏమిటి?



ఒకప్పుడు మనుష్యులు జీవించడానికి వ్యవసాయాన్నో, కుటీర పరిశ్రమ నో ఎక్కువగా ఆధారంగా చేసుకునేవారు.

ఉద్యోగాలు కోసం ఎవరూ ఎదురుచూసేవారు కాదు.

కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

☆ మనిషి జీవించాలి అంటే,
వాడు బాగా చదువుకొని, ఒక మంచి ఉద్యోగం సంపాదించాలి.

-- చదువుకోనివాడు, ఉద్యోగం లేనివాడు
ఎందుకూ పనికిరాడు అనే భావన
ప్రపంచవ్యాప్తంగా మానవ సమాజంలో బాగా పాతుకుపోయింది.

అందుచేత పెళ్ళిచేసుకుని పిల్లాపాపలతో హాయిగా జీవించాలి అంటే ఒక మంచి ఉద్యోగం ఉండాలి.

☆ కానీ చదువుకున్న వాళ్ళకి ఎంత మందికి మంచి ఉద్యోగాలు వస్తున్నాయో మన అందరికీ తెలిసిందే.

-- బాగా చదువుకున్న వాళ్ళల్లో నూటికి 15 మందికి మంచి ఉద్యోగాలు వస్తే, అది చాలా గొప్ప.

మిగతా 85 మంది ఉసురోమంటూ బ్రతకాల్సిందే.

ఉసురోమంటూ బ్రతికేవాళ్ళను పిల్లల్ని ఎక్కువమందిని కనమంటే,
ఎలా కంటారు?

పోషించాల్సింది వాళ్ళు కదా!
గవర్నమెంటు కాదుకదా!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల 10,000 ఉపాధ్యాయ పోస్టులకు

దంఖాస్తులు కి ంచె. మొత్తం 3.[illegible] మంది అభ్యర్థులు [illegible] పడుతున్నారు.

10,000 ఉద్యోగాలకు 3,20.000 మంది పోటీ!

☆ సరే 10,000 మందికి ఉద్యోగాలు వస్తాయి, బాగానే ఉంది. మరి మిగతా 3,10,000 (97 శాతం) మంది పరిస్థితి ఏమిటి?

ఇటీవల 32 మంది హోంగార్డు పోస్టులకు దరఖాస్తులు కోరితే, 24,353 మంది దరఖాస్తు చేశారు.

32 ఉద్యోగాలకు 24,353 మంది పోటీ!
వీరిలో బీటెక్ పట్టభద్రులు చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారట.

300 రూపాయల దినసరి వేతనం కోసం బీటెక్ పట్టభద్రులు పోటీ పడే పరిస్థితి ఉంటే, పిల్లల్ని ఎక్కువగా కనమని చెబితే, వాళ్ళు కంటారా?

పోనీ ఉద్యోగాలు వచ్చిన వాళ్ళు ఎక్కువ మంది పిల్లల్ని కంటారా అంటే, పిల్లల్ని పోషించే తీరిక వాళ్ళకి ఎక్కడ ఉంటుంది?

ఆ ఉద్యోగాలు చేసుకోవడంతో వాళ్ళకు సరిపోతుంది.
పోషించగలిగే శక్తివున్నా వాళ్ళు పిల్లల్ని కనరు.

ఏ సంపదను సృష్టించడం కోసం,
ఏ ఆర్థికాభివృద్ధి కోసం
రాజకీయ నాయకులు పిల్లల్ని ఎక్కువ మందిని కనమని చెబుతున్నారో.

అదే ఆర్థికాభివృద్ధి. అదే ఆర్థిక విధానాలు
ప్రపంచ జనాభా క్షీణించడానికి కారణం అవుతున్నాయి.

[illegible]



# ప్రపంచ దేశాల యొక్క జనాభా జనసాంద్రత, జనాభా వృద్ధి రేటు వివరాలు

ఐక్యరాజ్య సమితి యొక్క గణాంకాల ప్రకారం,
25.1.15 నాటికి ప్రపంచములోని మొత్తం జనాభా 729 కోట్లు.

పాశ్చాత్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, క్రీ.పూ. 8000 నాటికి మనిషి తన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోవడానికి "వ్యవసాయం" చేయడం నేర్చుకున్నాడు.


☆ అప్పటికి ప్రపంచ జనాభా కేవలం 50 లక్షలు.

☆ క్రీ.శ. 1 నాటికి ప్రపంచ జనాభా 20 కోట్లకు చేరుకుంది.

-- అంటే క్రీ.పూ. 8000 నుండి క్రీ.శ. 1 నాటికి ప్రపంచ జనాభా వృద్ధి రేటు 0.05 శాతంగా ఉంది.

ఆ తదుపరి ప్రపంచ జనాభా ఈ క్రింది విధంగా పెరుగుతూ వచ్చింది.

| సంవత్సరము | జనాభా కోట్లలో |
|---|---|
| క్రీ.శ. 1 | 20 |
| 1000 | 27.5 |
| 1500 | 45 |
| 1650 | 50 |
| 1750 | 70 |





| | |
|---|---|
| 1804 | 100 |
| 1850 | 120 |
| 1900 | 160 |
| 1927 | 200 |
| 1950 | 255 |
| 1960 | 300 |
| 1974 | 400 |
| 1980 | 450 |
| 1987 | 500 |
| 1999 | 600 |
| 2011 | 700 |


☆ క్రీ.శ. 1 నాటికి 20 కోట్లుగా ఉన్న ప్రపంచ జనాభా 1804 నాటికి తొలిసారిగా 100 కోట్లకు చేరుకుంది.

-- 1804 నుండి ప్రపంచ జనాభా వేగంగా పెరగడం ప్రారంభించి, 1927 నాటికి 200 కోట్లకు చేరుకుంది.
అంటే కేవలం 123 సంవత్సరాలలో ఇంకొక 100 కోట్ల జనాభా పెరిగింది.

-- ఆ తరువాత ప్రపంచ జనాభా పెరుగుదల వేగం ఇంకా బాగా పెరిగింది. 1960 నాటికి, అంటే ఇంకొక 33 సంవత్సరాలలో 300 కోట్లకు చేరుకుంది.

-- ఈ విధంగా ప్రపంచ జనాభా వేగంగా పెరుగుతూ, 1999 నాటికి 600 కోట్లకు చేరుకుంది. అంటే,

## ప్రపంచ జనాభా వృద్ధి రేటు




☆ 20 వ శతాబ్దంలోనే జనాభా 165 కోట్ల నుండి 600 కోట్లకు చేరుకుంది.

☆ ప్రస్తుతం ప్రపంచ జనాభా 729 కోట్లు అయితే,
1970 లో కేవలం ఇందులో సగం మాత్రమే జనాభా ఉంది.

☆ 1963 నాటికి ప్రపంచ జనాభా యొక్క వృద్ధి రేటు అత్యధికంగా 2.19 శాతంగా ఉంది.

-- ప్రస్తుతం ఈ వృద్ధి రేటు ప్రపంచవ్యాప్తంగా 1.14 శాతానికి తగ్గింది.

☆ కానీ ఈ వృద్ధి రేటు అన్ని దేశాలలోను ఒకే విధంగా లేదు.


| | |
|---|---|
| మన దేశంలో జనాభా వృద్ధి రేటు | 1.24% గా ఉంటే, |
| చైనాలో | 0.59% |
| అమెరికాలో | 0.79% ఉంది. |


☆ ప్రస్తుతం కొన్ని దేశాలలో జనాభా తరుగుదల కూడా మొదలయింది.

| | |
|---|---|
| రష్యాలో వృద్ధి రేటు | -0.21% గా ఉంటే, |
| జపాన్, జర్మనీ దేశాల్లో | -0.08% గా ఉంది. |




## చైనా జనాభా యొక్క వివరాలు





| సంవత్సరం | జనాభా కోట్లలో | వృద్ధి రేటు | వలసలు | జన సాంద్రత | పట్టణ జనాభా | గ్లోబల్ స్థానం |
|---|---|---|---|---|---|---|
| 25.1.2015 | 140.1 | 0.61% | -3,00,000 | 146 | 56% | 1 |
| 1.7.2014 | 139.3 | 0.59% | -3,13,996 | 145 | 54% | 1 |
| 2010 | 135.9 | 0.62% | -3,76,821 | 142 | 49% | 1 |
| 2005 | 131.8 | 0.58% | -4,59,611 | 137 | 43% | 1 |
| 2000 | 128.0 | 0.68% | -1,21,400 | 133 | 36% | 1 |
| 1995 | 123.7 | 1.21% | -1,61,731 | 129 | 31% | 1 |

# భారతదేశం జనాభా యొక్క వివరాలు









| సంవత్సరం | జనాభా కోట్లలో | వృద్ధి రేటు | వలసలు | జన సాంద్రత | పట్టణ జనాభా | గ్లోబల్ స్థానం |
|---|---|---|---|---|---|---|
| 25.1.2015 | 128.2 | 1.24% | -4,58,810 | 390 | 33% | 2 |
| 1.7.2014 | 126.7 | 1.22% | -4,83,402 | 386 | 32% | 2 |
| 2010 | 120.5 | 1.36% | -5,95,676 | 367 | 31% | 2 |
| 2005 | 112.7 | 1.58% | -3,84,649 | 343 | 29% | 2 |
| 2000 | 104.2 | 1.75% | -88,573 | 317 | 28% | 2 |
| 1995 | 95.5 | 1.93% | -25,435 | 291 | 27% | 2 |



# అమెరికా జనాభా యొక్క వివరాలు






| సంవత్సరం | జనాభా కోట్లలో | వృద్ధి రేటు | వలసలు | జన సాంద్రత | పట్టణ జనాభా | గ్లోబల్ స్థానం |
|---|---|---|---|---|---|---|
| 25.1.2015 | 32.5 | 0.81% | 10,00,000 | 34 | 83% | 3 |
| 1.7.2014 | 32.2 | 0.79% | 10,08,835 | 34 | 83% | 3 |
| 2010 | 31.2 | 0.93% | 10,44,962 | 32 | 82% | 3 |
| 2005 | 29.6 | 0.94% | 10,64,464 | 31 | 81% | 3 |
| 2000 | 28.4 | 1.21% | 16,93,869 | 30 | 79% | 3 |
| 1995 | 26.8 | 1.04% | 8,90,976 | 28 | 77% | 3 |

# రష్యా జనాభా యొక్క వివరాలు

Russia Population (1950 - 2014)




Yearly Population Growth Rate (%)




| సంవత్సరం | జనాభా కోట్లలో | వృద్ధి రేటు | వలసలు | జన సాంద్రత | పట్టణ జనాభా | గ్లోబల్ స్థానం |
|---|---|---|---|---|---|---|
| 25.1.2015 | 14.20 | -0.21% | 2,20,000 | 8 | 75% | 9 |
| 1.7.2014 | 14.24 | -0.26% | 2,54,018 | 8 | 74% | 9 |
| 2010 | 14.36 | -0.04% | 4,51,470 | 8 | 74% | 9 |
| 2005 | 14.39 | -0.39% | 3,27,065 | 8 | 73% | 7 |
| 2000 | 14.67 | -0.25% | 4,61,644 | 9 | 73% | 6 |
| 1995 | 14.86 | 0.06% | 4,43,944 | 9 | 73% | 6 |




# జపాన్ జనాభా యొక్క వివరాలు

Japan Population (1950 - 2014)




Yearly Population Growth Rate (%)



| సంవత్సరం | జనాభా కోట్లలో | వృద్ధి రేటు | వలసలు | జన సాంద్రత | పట్టణ జనాభా | గ్లోబల్ స్థానం |
|---|---|---|---|---|---|---|
| 25.1.2015 | 12.68 | -0.08% | 70,000 | 336 | 94% | 10 |
| 1.7.2014 | 12.69 | -0.11% | 73,466 | 336 | 93% | 10 |
| 2010 | 12.73 | 0.06% | 89,132 | 337 | 91% | 10 |
| 2005 | 12.69 | 0.20% | 1,24,412 | 336 | 86% | 10 |
| 2000 | 12.57 | 0.20% | 3,395 | 333 | 79% | 9 |
| 1995 | 12.44 | 0.36% | 90,278 | 329 | 78% | 8 |

# 2014 నాటికి ప్రపంచంలోని వివిధ దేశాల యొక్క జనాభా, తత్సంబంధిత వివరాలు

| గ్లోబల్ స్థానం | దేశము | జనాభా | వృద్ధి రేటు | జన సాంద్రత | పట్టణ జనాభా |
|---|---|---|---|---|---|
| 1 | చైనా | 139,37,83,836 | 0.59% | 145 | 54% |
| 2 | ఇండియా | 126,74,01,849 | 1.22% | 386 | 32% |
| 3 | అమెరికా | 32,25,83,006 | 0.79% | 34 | 83% |
| 4 | ఇండోనేషియా | 25,28,12,245 | 1.18% | 133 | 53% |
| 5 | బ్రెజిల్ | 20,20,33,670 | 0.83% | 24 | 85% |
| 6 | పాకిస్థాన్ | 18,51,32,926 | 1.64% | 233 | 37% |
| 7 | నైజీరియా | 17,85,16,904 | 2.82% | 193 | 51% |
| 8 | బంగ్లాదేశ్ | 15,85,12,570 | 1.22% | 1,101 | 30% |
| 9 | రష్యా | 14,24,67,651 | -0.26% | 8 | 74% |
| 10 | జపాన్ | 12,69,99,808 | -0.11% | 336 | 93% |
| 11 | మెక్సికో | 12,37,99,215 | 1.20% | 63 | 79% |
| 12 | ఫిలిప్పీన్స్ | 10,00,96,496 | 1.73% | 334 | 50% |
| 13 | ఇథియోపియా | 9,65,06,031 | 2.56% | 87 | 18% |
| 14 | వియత్నామ్ | 9,25,47,959 | 0.95% | 279 | 33% |
| 15 | ఈజిప్ట్ | 8,33,86,739 | 1.62% | 83 | 44% |



| గ్లోబల్ స్థానం | దేశము | జనాభా | వృద్ధి రేటు | జన సాంద్రత | పట్టణ జనాభా |
|---|---|---|---|---|---|
| 16 | జర్మనీ | 8,26,52,256 | -0.09% | 232 | 74% |
| 17 | ఇరాన్ | 7,84,70,222 | 1.32% | 48 | 70% |
| 18 | టర్కీ | 7,58,37,020 | 1.21% | 97 | 74% |
| 19 | కాంగో | 6,93,60,118 | 2.73% | 30 | 36% |
| 20 | థాయిలాండ్ | 6,72,22,972 | 0.32% | 131 | 35% |
| 21 | ఫ్రాన్స్ | 6,46,41,279 | 0.54% | 117 | 87% |
| 22 | ఇంగ్లాండ్ | 6,34,89,234 | 0.56% | 261 | 80% |
| 23 | ఇటలీ | 6,10,70,224 | 0.13% | 203 | 69% |
| 24 | బర్మా | 5,37,18,958 | 0.86% | 79 | 34% |
| 25 | దక్షిణ ఆఫ్రికా | 5,31,39,528 | 0.69% | 44 | 63% |
| 31 | ఉక్రెయిన్ | 4,49,41,303 | -0.66% | 74 | 69% |
| 37 | కెనడా | 3,55,24,732 | 0.98% | 4 | 81% |
| 44 | సౌదీ అరేబియా | 2,93,69,428 | 1.88% | 14 | 83% |
| 56 | రుమేనియా | 2,16,40,168 | -0.27% | 91 | 53% |
| 76 | క్యూబా | 1,12,58,597 | -0.06% | 102 | 75% |
| 78 | గ్రీస్ | 1,11,28,404 | 0.00% | 84 | 62% |
| 88 | హంగరీ | 99,33,173 | -0.22% | 107 | 71% |
| 91 | సెర్బియా | 94,68,378 | -0.44% | 107 | 57% |
| 92 | యూ.ఏ.ఈ. | 94,45,624 | 1.06% | 113 | 85% |

| గ్లోబల్ స్థానం | దేశము | జనాభా | వృద్ధి రేటు | జన సాంద్రత | పట్టణ జనాభా |
|---|---|---|---|---|---|
| 93 | బెలారస్ | 93,07,609 | -0.52% | 45 | 76% |
| 97 | స్విట్జర్లాండ్ | 81,57,896 | 0.99% | 198 | 74% |
| 98 | ఇజ్రాయిల్ | 78,22,107 | 1.15% | 353 | 92% |
| 101 | హాంకాంగ్ | 72,59,569 | 0.77% | 6,606 | 100% |
| 102 | బల్గేరియా | 71,67,998 | -0.76% | 65 | 75% |
| 113 | సింగపూర్ | 55,17,102 | 1.95% | 8,078 | 100% |
| 117 | నార్వే | 50,91,924 | 0.98% | 13 | 80% |
| 123 | న్యూజిలాండ్ | 45,51,349 | 1.01% | 17 | 86% |
| 126 | జార్జియా | 43,22,842 | -0.42% | 62 | 53% |
| 127 | క్రొయేషియా | 42,72,044 | -0.41% | 76 | 59% |
| 131 | బోస్నియా | 38,24,746 | -0.12% | 75 | 50% |
| 132 | పోర్టో రైకో | 36,83,601 | -0.13% | 415 | 99% |
| 133 | కువాయిట్ | 34,79,371 | 3.29% | 195 | 98% |
| 134 | మాల్డోవా | 34,61,380 | -0.74% | 102 | 50% |
| 137 | లుత్వేనియా | 30,08,287 | -0.29% | 46 | 67% |
| 142 | ఖతార్ | 22,67,916 | 4.58% | 206 | 99% |
| 146 | లాట్వియా | 20,41,111 | -0.45% | 32 | 68% |
| 152 | బహ్రెయిన్ | 13,44,111 | 0.90% | 1,937 | 89% |
| 153 | ఈస్టోనియా | 12,83,771 | -0.27% | 28 | 70% |



| గ్లోబల్ స్థానం | దేశము | జనాభా | వృద్ధి రేటు | జన సాంద్రత | పట్టణ జనాభా |
|---|---|---|---|---|---|
| 155 | మారిషస్ | 12,49,151 | 0.38% | 612 | 42% |
| 158 | ఫిజి | 8,87,027 | 0.68% | 49 | 53% |
| 161 | గయానా | 8,03,677 | 0.51% | 4 | 29% |
| 163 | భూటాన్ | 7,65,552 | 1.54% | 16 | 38% |
| 169 | సురినామ్ | 5,43,925 | 0.86% | 3 | 71% |
| 174 | బ్రూనే | 4,23,205 | 1.30% | 73 | 77% |
| 176 | బహామాస్ | 3,82,571 | 1.38% | 28 | 85% |
| 177 | మాల్దీవులు | 3,51,572 | 1.90% | 1,180 | 44% |
| 179 | ఐస్‌లాండ్ | 3,33,135 | 1.09% | 3 | 94% |
| 193 | విర్జిన్ ఐలాండ్స్ | 1,06,792 | 0.15% | 308 | 96% |
| 194 | గ్రెనెడా | 1,06,303 | 0.38% | 309 | 40% |
| 202 | అండోరా | 80,153 | 1.18% | 171 | 86% |
| 204 | బెర్ముడా | 65,461 | 0.18% | 1,235 | 100% |
| 206 | గ్రీన్‌లాండ్ | 57,164 | 0.31% | 0 | 85% |
| 210 | మార్షల్ ఐలాండ్స్ | 52,772 | 0.26% | 292 | 73% |
| 213 | మొనాకో | 38,066 | 0.62% | 25,548 | 100% |
| 217 | జిబ్రాల్టర్ | 29,335 | 0.09% | 4,889 | 100% |
| 232 | హోలీ సీ | 799 | 0.00% | 1,816 | 100% |

☆✡☆

# మన ఆర్థిక విధానాలు ఇదే విధంగా కొనసాగితే మానవజాతి అస్తిత్వమే ఇంక ఉండదు

✡ 1750 తరువాత పారిశ్రామిక యుగం ప్రారంభం అయినప్పటి నుండీ భూమి మీద మానవజాతి యొక్క సంఖ్య ఎంత వేగంగా పెరిగిందో,

-- అంతే వేగంగా వాతావరణ కాలుష్యం కూడా పెరిగిపోయింది.

***ఇప్పుడీ వాతావరణ కాలుష్యం ఎంత తీవ్రస్థాయికి చేరుకుంది అంటే,***

ఇదే విధంగా కనుక వాతావరణ కాలుష్యం పెరుగుతూపోతే, 2100 నాటికి భూమి మీద మానవజాతి యొక్క అస్తిత్వమే ప్రశ్నార్థకంగా మారుతుంది అని ఐక్యరాజ్య సమితికి చెందిన నిపుణులు హెచ్చరిస్తున్నారు.

వాతావరణ కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ వలన కలిగే దుష్ఫలితాల గురించి అధ్యయనం చేయడానికి ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన

"ఇంటర్ గవర్నమెంటల్ ప్యానెల్ ఫర్ క్లయ్‌మేట్ ఛేంజ్ (ఐపీసీసీ)" 2014 లో పూర్తిస్థాయి నివేదికను సమర్పించింది.

✡ "ధనిక, పేద దేశాల తేడా లేకుండా, అందరూ కలిసికట్టుగా గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను గణనీయంగా తగ్గించుకోకపోతే,

-- 2100 నాటికి భూమి సరిదిద్దుకోలేని పరిస్థితికి చేరుకుంటుంది"

శ్రీ "వాతావరణ మార్పుల ప్రభావం నుండి మానవజాతి రక్షింపబడాలి అంటే, పెట్రోలు, డీజిలు వంటి శిలాజ ఇంధనాల వాడకాన్ని పూర్తిగా నిలిపి వేయాలి" అని ఆ నివేదికలో నిపుణులు హెచ్చరించారు.



***దురదృష్టం ఏమిటంటే,***

పర్యావరణ నిపుణులు చేస్తోన్న హెచ్చరికలను పట్టించుకునే స్థితిలో ప్రస్తుతం ఏ ప్రభుత్వాధినేతా లేడు.

వాతావరణ కాలుష్యం వలన కలుగుతోన్న దుష్ఫలితాలను గుర్తిస్తూ కూడా ప్రతీ ప్రభుత్వాధినేతా తమ తమ దేశాన్ని లేదా రాష్ట్రాన్ని మరింతగా పారిశ్రామీకరణ చేయడానికే ప్రయత్నిస్తున్నారు.

✡ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని సింగపూర్‌లాగా, జపాన్‌లాగా మారుస్తాను అంటూవుంటే,

-- ప్రధాని నరేంద్రమోడీ ఇంకొక అడుగు ముందుకు వేసి, "మేక్ ఇన్ ఇండియా" అనే నినాదంతో దేశాన్ని ప్రపంచ పారిశ్రామిక కేంద్రంగా మార్చడానికి ప్రణాళికలు వేస్తున్నారు.

***చాలా బాధాకరమైన విషయం ఏమిటంటే,***

ప్రజా సమర్థన కూడా ప్రస్తుతం ఇటువంటి నేతలకే లభిస్తోంది.

యథా ప్రజా తథా రాజా
ప్రజలు ఎలా ఉంటారో, నేతలూ అలాగే ఉంటారు.

అందుకే అమెరికాకు చెందిన పర్యావరణవాది, శ్రీ హారీ ఏ.ఎస్. ఈ క్రింది విధంగా తన ఆవేదనను వ్యక్తం చేశాడు.

చివరి చేప కనుమరుగు అయినప్పుడు
చివరి నది విషపూరితం అయినప్పుడు
చివరి చెట్టు కోతకు గురైనప్పుడు మాత్రమే
డబ్బును తినలేము అని మానవాళి గుర్తిస్తుంది

ప్రస్తుత మానవజాతి యొక్క ఈ మానసికస్థితిని గమనించే మాస్టరుగారు (డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు) కూడా ఈ వార్నింగ్‌ను చెప్పాల్సి వచ్చింది.

"Humanity remains,
but humans may go"

మానవత్వము నిలిచివుంటుంది,
కానీ మనిషి కనుమరుగు కావచ్చు!

భూమి, భూమి మీద ఉన్న మానవజాతి రక్షింపబడాలి అంటే, పెట్రోలు, డీజలు లాంటి శిలాజ ఇంధనాల వాడకాన్ని పూర్తిగా మానివేయాలి అని ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన నిపుణుల బృందం తేల్చి చెప్పింది.

ఈ సలహాను ఏ ప్రభుత్వాధినేత అయినా పట్టించుకుంటాడు అంటారా? గ్యారంటీగా పట్టించుకోరు.

మనం వాడే పెట్రోలు మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 60 శాతం పన్ను వస్తుంది. అందుచేత వాటి వాడకం ఇంకా పెరగాలి అని కోరుకుంటారు తప్ప, తగ్గడానికి ఒప్పుకోరు.

అందుచేత పర్యావరణ పరిరక్షణ గురించి ఎవరైనా మాట్లాడినా, ప్రభుత్వాధినేతలకు అది ఏ మాత్రమూ నచ్చదు.

ఆర్థికాభివృద్ధి పేరుతో భూమిని ధ్వంసం చేయడాన్ని నిలువరించాలి అనే ఉద్దేశ్యంలో పర్యావరణవాదులు చేస్తోన్న ఉద్యమాలను మన ప్రభుత్వాలు ఎంత నిరంకుశంగా అణచివేస్తున్నాయో అర్థం చేసుకోవడానికి,

14.1.15 న సాక్షి దినపత్రికలో "అప్రజాస్వామికం" శీర్షికతో వెలువడిన ఎడిటోరియల్ మనకు బాగా ఉపకరిస్తుంది. దానిని ఈ దిగువ పేరాలలో ఒకసారి పరిశీలిద్దాం.



**(ప్రారంభం ......)**

ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ యంత్రాంగంలో నెలకొన్న అయోమయం ఇంకా సర్దుకున్నట్టు లేదని ఢిల్లీ విమానాశ్రయంలో స్వచ్ఛంద సంస్థ 'గ్రీన్ పీస్' కార్యకర్త ప్రియా పిళ్లై విషయంలో అధికారులు వ్యవహరించిన తీరు వెల్లడిస్తున్నది.

ఆదివారం ఉదయం లండన్ వెళ్లే విమానం ఎక్కబోతోన్న ప్రియా పిళ్లైను అధికారులు నిలువరించి 'లుకౌట్ నోటీసు' ఉందని చెబుతూ వెనక్కు పంపారు.

ఆమెను కేంద్ర హోంశాఖ ఉత్తర్వుల మేరకే ఆపవలసివచ్చింది అని ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబీ) అధికారులు చెబుతూవుంటే, హోంమంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు మాత్రం తమకేమీ తెలియదు అంటున్నారు.

తీవ్ర నేరాలు చేసి, అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొని చట్టానికి దొరక్కుండా తప్పించుకుని తిరిగే వ్యక్తులు దేశం విడిచివెళ్లకుండా చూడటం భద్రతా సంస్థలు చేయాల్సిన పని.

ప్రియా పిళ్లై కూడా ఆ తరహా వ్యక్తే అయితే, అలాంటి చర్య తీసుకోవడంలో ఆక్షేపించవలసింది ఏమీ లేదు. కానీ, గ్రీన్‌పీస్ సంస్థకుగానీ, వ్యక్తిగతంగా ప్రియాపిళ్లైకుగానీ ఇలాంటి చరిత్ర లేదు.

ఆ సంస్థ గత కొన్నేళ్లుగా దేశంలో పర్యావరణ ఉద్యమాల్లో కీలకపాత్ర పోషిస్తున్నది.

అడవులు నరికేయడం,
కొండలను పిండి చేయడం,
గనులను తొలిచేయటం,
నదీజలాల్లోకి ప్రమాదకరమైన వ్యర్థాలనూ, రసాయనాలనూ వదలటం,
అణు విద్యుత్ ప్రాజెక్టులను అనుమతించటం వంటివి

భూతాపోన్నతి (గ్లోబల్ వార్మింగ్)కి కారణం అవుతాయి అని,

ఇలాంటి చర్యల వల్ల ప్రమాదకరమైన పర్యవసానాలు ఏర్పడుతాయని ఆ సంస్థ వాదిస్తున్నది.

✡ అభివృద్ధి పేరు చెప్పి,
ఉపాధి అవకాశాల సాకు చూపి,
ఫ్యాక్టరీలకు చిత్తం వచ్చినట్టు అనుమతులు మంజూరు చేయడం సరికాదు అంటున్నది.

మధ్యప్రదేశ్‌లోని మహాన్‌లో ఎస్సార్, హిండాల్కో సంస్థలకు విద్యుదుత్పాదన కోసం కేటాయించిన బొగ్గు గనుల వల్ల అక్కడున్న అడవులు ధ్వంసం అవుతాయని, ఆదివాసుల జీవిక దెబ్బతింటుందని గ్రీన్‌పీస్ భావించి, మహాన్ సంఘర్ష సమితి (ఎంఎస్ఎస్) ఏర్పాటుచేసి ఉద్యమం నడుపుతున్నది.

తమ అవగాహనను బ్రిటన్ ఎంపీలకు తెలియజెప్పేందుకు ప్రియా పిళ్లై లండన్ వెళ్తున్న సందర్భంలో ఆమెను అధికారులు అడ్డగించారు.

ఎస్సార్ బ్రిటన్‌కు చెందిన సంస్థ గనుక దానిని గురించి అక్కడి వారికి చెప్పడం అవసరమని ఆమె అంటున్నారు.

బొగ్గు క్షేత్రాలు కేటాయించిన ప్రాంతంలో అడవులు ఉన్నాయని,

ఆ అడవులపై ఆ చుట్టుపక్కల ఉన్న 54 గ్రామాల ఆదివాసీలు ఆధారపడి ఉన్నారని గ్రీన్‌పీస్ చెబుతున్నది.

✡ ప్రాజెక్టుకు ఇచ్చిన అనుమతులన్నీ తప్పుడు పత్రాల ఆధారంగా ఇచ్చినవని సంస్థ ఆరోపించింది.

-- నిబంధనలకు విరుద్ధంగా గ్రామసభ నిర్వహించి,
గ్రామస్తుల సంతకాలు ఫోర్జరీ చేశారని ఫిర్యాదు చేసింది.



-- ఆఖరికి చనిపోయిన వారి సంతకాలు కూడా గ్రామ సభ తీర్మానంలో ఉన్నాయని ఎత్తిచూపింది.

✡ నిజానికి ఈ విషయంలో రాజకీయ పార్టీలు ఆదివాసీలకు మద్దతుగా నిలబడాలి. వారికి అన్యాయం జరగకుండా కృషిచేయాలి.

శ్రీ ఏ రాజకీయ పక్షమూ అలాంటి పనిచేసిన దాఖలా లేదు.

✡ మహాన్ బొగ్గు గనుల వ్యవహారంలో గ్రీన్‌పీస్ చేస్తున్న వాదన సరైనదేనని యూపీఏ ప్రభుత్వంలోని గిరిజనాభివృద్ధి మంత్రి కిషోర్‌చంద్ర దేవ్ అప్పట్లో అంగీకరించారు.

-- పర్యావరణానికి హాని కలిగిస్తూ, అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘిస్తూ కార్యకలాపాలు సాగిస్తున్న ఎస్సార్, హిండాల్కో సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆయన మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి లేఖ రాశారు.

✡ ఆ విషయంలో ఇంతవరకూ ఎలాంటి చర్యలూ లేకపోగా
ఒక ధర్నాలో పాల్గొన్న కేసులో నిందితురాలుగా ఉన్నందుకు ప్రియా పిళ్లైపై ఆంక్షలు విధించే పనికి పూనుకున్నారు.

నిజానికి గ్రీన్‌పీస్ వంటి స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు లేనట్టయితే ఆదివాసీల గొంతు ఇంత బిగ్గరగా వినబడేది కాదు.

గ్రీన్‌పీస్, మరికొన్ని స్వచ్ఛంద సంస్థలు విదేశాల ప్రోద్బలంతో, వారిచ్చే విరాళాల సాయంతో దేశంలో సాగుతున్న పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆటంకం కలిగిస్తున్నాయి అని ఆ మధ్య ఐబీ నివేదిక తెలిపింది.

✡ ఇలాంటి సంస్థల వైఖరివల్ల మన జీడీపీ 2 నుంచి 3 శాతం తగ్గే ప్రమాదం ఏర్పడింది అని ఆరోపించింది.

వీటి కట్టడికి చర్యలు తీసుకోనిదే ప్రాజెక్టుల పని ముందుకు సాగదని వివరించింది.

పర్యావరణం,
భూతాపోన్నతి (గ్లోబల్ వార్మింగ్),
అభివృద్ధి వంటి అంశాలు సవివరంగా, పారదర్శకంగా చర్చించవలసినవి.

వీటిపై పరస్పర విరుద్ధమైన వాదనలు ఉన్నాయి.
ఏదో ఒక పక్షం వాదనే సరైనదని నమ్మాల్సిన అవసరం లేదు.

ఆయా రంగాల్లో నిపుణులైనవారు ప్రామాణికమైన, హేతుబద్ధమైన వాదనలతో అవతలి పక్షం చేస్తున్న వాదనలో పసలేదని చెప్పడంలో తప్పులేదు.

అలాగే ప్రభుత్వాలు తీసుకునే చర్యల కారణంగా జీవికను కోల్పోతున్న వారికి, నిరాశ్రయులవుతున్నవారికి ఇప్పుడు చూపుతున్న ప్రత్యామ్నాయాలు ఏమిటో, అందులోని లోపాలు ఏమిటో చెప్పడానికి పర్యావరణ ఉద్యమకారులకు హక్కు ఉంటుంది. అలాంటి పరిస్థితులు ఏర్పడకుండానే సుస్థిర అభివృద్ధి ఎలా సాధ్యమో కూడా వారిని చెప్పమనవచ్చు.

✡ అయితే, ఇలాంటి మంచి వాతావరణం కల్పించడానికి బదులు ప్రశ్నించిన వారిని భయపెట్టడం,
వారిపై ఆంక్షలు విధించాలని చూడటం అప్రజాస్వామికం అవుతుంది.

బ్రిటన్‌కు చెందిన సంస్థ మన దేశంలో నిర్వహిస్తున్న కార్యకలపాలపై ఆ దేశానికి చెందిన ఎంపీలకు వివరించడం,

వారి జోక్యాన్ని కోరడం మన కేంద్ర ప్రభుత్వానికి లేదా మన దేశ ప్రయోజనాలకు ఎలా విరుద్ధం అవుతుందో ఊహకు అందని విషయం.



ఇలా ప్రవర్తించడం మన అధికారులకు ఇది తొలిసారేమీ కాదు.

✡ నిరుడు సెప్టెంబర్‌లో మన దేశానికి వచ్చిన గ్రీన్‌పీస్ సంస్థకు చెందిన బ్రిటన్ ఉద్యమకారిణి బెన్ హర్‌గ్రీవ్స్‌ను విమానాశ్రయం నుంచే వెనక్కు పంపారు.

-- హైదరాబాద్‌లో నిరుడు జూన్‌లో వృద్ధాప్యంపై నిర్వహించిన ప్రపంచ సదస్సుకు వస్తున్న మరో బ్రిటిష్ జాతీయురాలు పెన్నీ వెరా సాన్సోను కారణం చూపకుండానే తిప్పిపంపారు.

ఇలాంటి చర్యలు మన అపరిపక్వతను పట్టిచూపుతాయి. పాలకులకు రాజ్యాంగ విలువల పట్ల విశ్వాసం లేదు అన్న సంగతిని వెల్లడిస్తాయి.

తమ నిర్ణయాల కారణంగా పౌరులు ఇబ్బంది పడుతున్నారని తెలిసినప్పుడు ఆ సమస్యల పరిష్కారానికి కృషిచేయడం ప్రభుత్వాల కర్తవ్యం.

అందుకు బదులు ఉద్యమిస్తున్న వారిని నేరస్తులుగా చూడటం,
వారి ప్రజాస్వామిక హక్కులకు భంగం కలిగించడం తగని పని.

(....... ముగింపు)

ప్రకృతిలోని వనరులను పూర్తిగా పిండేస్తే తప్ప,

పూర్తిగా ధ్వంసం చేస్తే తప్ప, అభివృద్ధి చెందలేని ఆర్థిక విధానాలను ఈనాటి ఆధునిక మానవజాతి అనుసరిస్తోంది.

భూమిని, ప్రకృతిని తల్లిగా చూస్తూ,

ప్రకృతిలో భాగంగా జీవింపచేసే ఆర్థిక విధానాలకు రూపకల్పన చేసుకోగలిగినప్పుడు మాత్రమే మానవజాతి నిజమైన శాంతి సౌఖ్యాలను అనుభవిస్తుంది.

# మానవజాతిని రక్షించగలిగే ఏకైక ఫార్ములా గాయత్రీ మంత్రము (యోగ విద్య)



ఫోర్త్ డైమెన్షన్‌లో

సమాధిస్థితిలో

తురీయస్థితిలో జీవిస్తే తప్ప

ఈనాటి వాతావరణ కాలుష్యాన్ని తట్టుకుని మానవజాతి భూమి మీద మనుగడ సాగింపజాలదు అని మాస్టరుగారు తమ అంతిమ సందేశంలో చాలా స్పష్టంగా తెలియజేశారు.

మనిషిని ఫోర్త్ డైమెన్షన్‌కి తీసుకెళ్ళే సాధనం "గాయత్రీ మంత్రం" అని చెబుతూ, గాయత్రీ మంత్రాన్ని ఇంటింటికి తీసుకెళ్ళవలసినదిగా కూడా తెలిపారు.

ఈ సందర్భంగా గాయత్రీ మంత్రం గురించి మాస్టరుగారు ఇచ్చిన వివరణను ఈ దిగువ పేరాల నుండి అవగాహన చేసుకుందాం.



# సృష్టి యొక్క రహస్యాన్ని దర్శనం చేయించే గాయత్రీ మంత్రము

(7-3-97 న ఏలూరులో జరిగిన "పిండాండ - బ్రహ్మాండ సమన్వయం" సాధనా శిబిరంలో మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము)

## గాయత్రీ మంత్రాన్ని మించిన సత్యము లేదు

ఆధునిక విజ్ఞానము సత్యాన్వేషణలో ఉంది.

సత్యం ఏమిటి, ఈ సృష్టి యొక్క రహస్యం ఏమిటి అని రకరకాల కోణాల నుంచి విజ్ఞానవేత్తలు వాళ్ళ వాళ్ళ పరిశోధనలు చేస్తున్నారు.

కాని వాళ్ళకు ఇంకా అంతుపట్టలేదు.

దె ఆర్ గోయింగ్ టువర్డ్స్ ట్రూత్.

సత్యం వైపు వెళుతున్నారు తప్ప వాళ్ళకు సత్యదర్శనం కాలేదు.

❀ వేదాలు సత్యదర్శనం పొందిన వ్యక్తులు చూసినటువంటి విషయాలు.

-- శాశ్వత, సనాతన, నిత్య నూతనమైనటువంటి సత్యాలు అవి.

అది మీరు జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

వేదం అంటే ఏమిటో అర్థం చేసుకోండి ముందు.

❀ అది ఏదో ఒక విశిష్టమైన పద్ధతిలో ఉచ్చారణా క్రమములో ఉచ్చరించే విషయాలు మాత్రమే గాక, అసలు దాని యొక్క గొప్పతనం ఏమిటంటే,

-- ఆ వేదాలలో ఇచ్చిన ప్రతీ శబ్దము, ప్రతీ ఋక్కు, ప్రతీ మంత్రము కూడా ఒక శాశ్వతమైనటువంటి, సనాతనమైనటువంటి, నిత్య నూతనమైనటువంటి సత్యాన్ని ప్రతిపాదన చేస్తుంది.

❀ ఇంక ఆ సత్యాన్ని మీరు అధిగమించలేరు.

సత్యాన్నాస్తి పరోధర్మః.

భూర్ భుః స్వః మహః జనః తపః సత్యం,

సత్యలోకంలో ఋషులు దర్శించి సత్యాలు ఈ మంత్రాలన్నీ కూడా.

❀ ఆ సత్యాలు అన్నింటిలో గాయత్రీ మంత్రాన్ని మించిన సత్యం లేదు.

అందుకే దీనికి మూడు విశేషమైనటువంటి లక్షణాలు ఉన్నాయని చెప్పుకుంటాం. వేదమాత, దేవమాత, విశ్వమాత.

వేదమాత అంటే జ్ఞానానికి తల్లి. దేవమాత అంటే వెలుతురు, దివ్యత్వానికి తల్లి. విశ్వమాత అంటే ఈ సమస్త చరాచర జగత్తుకి కూడా తల్లి.

ఈ సత్యాన్ని ఈ 24 అక్షరాల్లో ఋషులు దర్శించి చెప్పారు.

ఓం భూర్భువః స్వః
తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి
ధియో యోనః ప్రచోదయాత్

## గాయత్రీ మంత్రముతో ఆ అత్యుత్తమ స్థితిని మీరు పొందుతారు

అందుచేత మీరు గాయత్రీమంత్రము చేస్తూ ఏదో పెదవులు కదుపుతూ ఏదో చేస్తున్నాము అని అనుకోకండి. సృష్టి యొక్క ది అల్టిమేట్ రియాలిటి,

దేని కోసమైతే ఈ ప్రపంచములోని శాస్త్రజ్ఞులు అందరూ కూడా ఈనాడు వెళ్తున్నారో ఆ సత్యాన్ని మీకు దర్శనము చేయిస్తుంది.

❀ ఆ సత్య దర్శనాన్ని చేయించగలిగేటటువంటి శక్తి ఉన్నటువంటి మంత్రము ఈ గాయత్రీ మంత్రము.



అందుచేత ఈ మంత్రము యొక్క విలువ తెలుసుకొని జపం చేయండి.

ఏదో చేస్తున్నారు అనుకోకండి.

ది అల్టిమేట్ రియాలిటీ, భౌతిక జగత్తులో అయినా, దేవతల జగత్తులో అయినా, జ్ఞానం యొక్క జగత్తులో అయినా పరాకాష్ఠ ఇది.

దాన్ని మించినటువంటి స్థితిని మీరు అందుకోలేరు.

❀ మంత్ర జపం వల్ల అది మీరు దర్శించగలగాలి.

ఉత్తినే చేస్తే లాభము ఏమిటి?

-- అది గుర్తుంచుకొని

ఆ గౌరవముతో ఆ అద్భుతమైన మంత్రాన్ని మీరు జపం చేయండి.

-- ఆ ఆనందాన్ని, ఆ అద్భుతాన్ని, ఆ అవకాశాన్ని మీరు గుర్తించండి.

చాలా సార్లు అవకాశం చేయి జారిపోయాక తెలుస్తుంది మనకి. అందుచేత ఈ భావం మనసులో ఉంచుకొని గాయత్రీ మంత్రజపం చేయండి.

# గాయత్రీ మంత్ర జప విధానము

## ఆలోచనలను గమనిస్తూ ఉండండి

గాయత్రీ మంత్రానికి సంబంధించిన విశిష్టమైన విషయాలను మనసులో ఉంచుకొని ఇప్పుడు చెప్పబోతున్న విషయాలను అర్థం చేసుకొని ఆ తరువాత మంత్రజపం మొదలుపెట్టండి.

మొదట మౌనం.

కేవలము మౌనమే.

ఈ మౌనాన్ని మనము మర్చిపోయాం.

అందుచేత మనం ఆ మౌనాన్ని సాధన చేసే ప్రయత్నంలో మొదటి అంశము మనము గమనించవలసింది ఏమిటి అంటే,

శ్వాస.

❀ ఎప్పుడు ఏ పని చేస్తున్నా కూడా శ్వాసని గమనిస్తూ ఉండండి. మిమ్మల్ని మీరు గమనించుకొంటూ ఉండండి.

సాక్షిగా ఉండటం అంటే అర్థము ఏమిటి?
ఏ పనీ కూడా "మీరు చేయకూడదు".

❀ ఏ ఆలోచన వచ్చినా ఆ ఆలోచనను చూస్తూ ఉండండి.

మీకు దాహం వేసింది.
మంచి నీళ్ళు త్రాగకండి.
దాహం వేసింది అని చూస్తూ ఉండండి.

జపం చేయడం మొదలుపెట్టిన తరువాత కదిలి వెళ్ళాలి అనిపించింది.
అప్పుడు వెళ్ళకండి.
కదిలి వెళ్లాలి అనిపించింది అని గమనించుకోండి.

❀ అదీ సాక్షిగా ఉండటం అంటే.

శ్రీ ఆలోచనలను రానీయండి.
కాని ఆ ఆలోచనలకు కార్యరూపం ఇవ్వకండి.

-- చాలా అవసరమైతే తప్ప, భరించరాని అవసరం వస్తేనే ఆలోచనలకు కార్యరూపం ఇస్తారు మీరు.

అది మీరు ముందు అలవాటు చేసుకోండి.

కళ్లు మూసుకొనే ఉంటాం. రకరకాల ఆలోచనలు వస్తూ ఉంటాయి.



ఏ ఆలోచనలకు కార్యరూపం ఇవ్వరు. చేయరు.
ఆలోచనలను క్రియాన్వితం చేయరు.
వుయ్ విల్ జస్ట్ అబ్జర్వ్.

ఏ ఆలోచన వచ్చినా మంచి ఆలోచనలు తెచ్చుకోవాలి అని ప్రయత్నం చేయకండి. మంత్ర జపం చేయాలి అని ప్రయత్నం చేయకండి.

చూస్తూ ఉండండి అంతే.

❀ నిరంతర జాగరూక స్థితి,
మౌనం అనేటటువంటి స్థితి,
అబ్సల్యూట్ సైలెన్స్ అనేటటువంటి స్థితి,
ఈ స్థితిని సాధించండి.

**మంత్రజపం వల్ల ఆ సత్యాన్ని మీరు దర్శించగలగాలి**

నేను గాయత్రీ మంత్రం యొక్క విశిష్టత చెప్తాను మీకు.

అంత అద్భుతమైనటువంటి మంత్రాన్ని,
సత్యము వరకూ డైరెక్ట్‌గా తీసుకువెళ్ళగలిగేటటువంటి మంత్రాన్ని,

❀ ఆ సత్యాన్ని చూసిన వాళ్ళు మళ్లా తిరిగి క్రిందటి స్థాయికి వెళ్ళరు.

-- అందుకే ఈ మంత్రాన్ని సిద్ధి చేసుకున్న వ్యక్తులందరిని "ద్విజులు" అంటాం. అంటే ఇంకొక జన్మ ఎత్తిన వాళ్లు అని.

మంత్రజపం చేస్తే కాదు ఇంకొక జన్మ వచ్చేది.
ఆ మంత్ర జపం వల్ల మీరు ఆ సత్యాన్ని దర్శించగలగాలి.

❀ ఏ సత్యాన్ని దర్శనం చేసి ఋషులు గాయత్రీ మంత్రాన్ని ఉచ్చారణ చేసారో, ఆ సత్యాన్ని మీరు దర్శించగలగాలి.

గాయత్రీ మంత్రము ఋషులు నిర్మించినటువంటి మంత్రము కాదు.

శ్రీ ఎవరు సత్యాన్ని చూచినా కూడా
వాళ్ళకు తెలియకుండా ఆ గాయత్రీ మంత్రాన్నే ఉచ్చారణ చేస్తారు.

అందుచేత ఆ అద్భుతమైన మంత్రాన్ని జపం చేద్దాం మనం.

**గాయత్రి మంత్రజపంతో బయట ఉన్న సూర్యుడికి మనలో ఉన్న సూర్యుడికి మధ్య సమన్వయము**

గాయత్రీ మంత్రమే మనము ఎందుకు చెయ్యాలి?

❀ గాయత్రీ ఛందస్సులో అనేక మంత్రాలు ఉన్నప్పటికి కూడా
మనము గాయత్రీ మంత్రాన్నే ఎందుకు చేస్తాము అంటే,

-- మనము ఉచ్చారణ చేసేటటువంటి గాయత్రీ మంత్రము వలన ఈ సంపూర్ణ దృగ్గోచరమైనటువంటి, చరాచర జగత్తుని కంట్రోలు చేసే టటువంటి సూర్యుని యొక్క శక్తిని దర్శనం చేస్తాము.

-- సూర్యుడితో మనకు డైరెక్ట్‌గా సంబంధం ఏర్పడుతుంది.

ఈసారి మంత్ర జపం చేస్తూ ఉన్నప్పుడు మీరు ఈ విషయాన్ని మనస్సు లోకి తెచ్చుకోండి.

***ఈ గాయత్రీ మంత్రోచ్చారణలో ఏం జరుగుతుంది అంటే,***

❀ మీ హృదయంలో ఉన్నటువంటి సూర్యుడుకు,
బయట ఉన్నటువంటి సూర్యుడుకు మధ్య
సమన్వయం జరుగుతుంది.

పిండాండ బ్రహ్మాండ సమన్వయం అంటే అదే.



పెదవులు కదుపుతూ ప్రక్కవాళ్ళకు వినిపించకుండా

**స్పష్టంగా మంత్రోచ్చారణ చెయాలి**

❀ మీ హృదయంలో అమితమైనటువంటి చల్లని తేజస్సు,
వేడి తేజస్సు కాదు.
చల్లగా ఉండేటటువంటి తేజస్సుతో ఆ సూర్య భగవానుడు యొక్క రిఫ్లెక్షన్ మీ హృదయంలో ఏర్పడుతోన్న భావన చేసుకోండి.

హృదయము అంటే 'హార్ట్' వద్ద కాదు,
వెన్నుపూస దగ్గర.

❀ హార్ట్‌కి దగ్గరగా ఉన్నటువంటి వెన్నుపూస మీద, వీపు వెనకాతల వెన్నుపూస మీద రౌండ్‌గా ఆ సూర్య బింబాన్ని దర్శనం చేయండి.

-- ఆ స్థానాన్నే అనాహత చక్రం అంటాం మనం.

అనాహత చక్రంతో, అనాహత చక్రం ఉన్న స్థానంలో బాహ్యంగా ఉన్నటువంటి సూర్యుడితో మీకు లింక్ ఏర్పడుతోంది.

దాన్ని చూసుకుంటూ, ఆ అనాహత చక్రాన్ని మాత్రమే చూసుకుంటూ మంత్ర జపం స్టార్ట్ చేయండి.

మంత్ర జపం చేస్తున్నప్పుడు పెదవుల్ని కదుపుతూ
మంత్రోచ్చారణ ప్రక్క వాళ్ళకి వినిపించకుండా
స్పష్టంగా చేయండి.

# యోగవిద్యను అందజేసే గాయత్రి మంత్రము

(30-12-1995 న హైదరాబాదులోని శంకర మఠంలో
మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము)

భారతీయ ఋషి పరంపర మొత్తము కూడ మూడింటి మీద ఆధారపడి ఉన్నది. ఆ మూడు ఏమిటి అంటే,

మొదటిది శ్వాస
రెండవది గాయత్రీ మంత్రము
మూడవది యజ్ఞము

* ఈ మూడు మనం స్పష్టంగా అవగాహన చేసుకోగలిగితే,
ఋషి పరంపరను మళ్ళా తిరిగి తన స్థానానికి చేర్చడమే కాకుండా,
మన జీవితాలలోను,
ప్రపంచములోను మనం శాంతిని స్థాపించగలము.

## 24 అక్షరాల వాక్య సమూహమే గాయత్రీ మంత్రము కాదు

* గాయత్రీ మంత్రము అనే పదము ఋషులు ఉపయోగించినప్పుడు సాధారణంగా "గాయత్రీ ఛందస్సు" కు ఉపయోగించారు.

కాని మనము ఒక విశిష్టమైనటువంటి పదాలు కలిగినటువంటి వాక్య సమూహాన్ని మాత్రమే గాయత్రీ అనుకుంటున్నాము.

గాయత్రీ ఛందస్సును ప్రక్కన పెట్టేశాము.

* ఆ తేడాను మనం కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి.



*ఏమిటి ఆ తేడా అంటే,*

పంకజము అని అంటూ ఉంటాము మనము.
చాలా మంది పంకజము అని పేరు కూడా పెట్టుకుంటూ ఉంటారు.
పంకజము అంటే పద్మము అని అర్థం చెప్తూ ఉంటాం మనం.

కాని పంకజము అంటే పద్మము కాదు.
పద్మము అనే అర్థం కూడా అందులో ఉంది.

*కాని పంకజము అనే పదానికి అసలు అర్థం ఏమిటి అంటే,*

పంకములో పుట్టినది, మట్టిలో పుట్టినది అని అర్థం.

అందుచేత మట్టిలో పుట్టినది అనే విశాలమైనటువంటి అర్థాన్ని తీసుకొచ్చి కేవలము పద్మము అనే పదానికి మనం ఉపయోగిస్తున్నాం.

* అదే విధంగా ప్రకృతిలో ఉండేటటువంటి గాయత్రీ ఛందస్సును మనం వదిలేసి, కేవలము ఒక వాక్య నిర్మాణానికి,

ఓం భూర్భువః స్వః
తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి
ధియోయోనః ప్రచోదయాత్

అనేటటువంటి ఈ వాక్య సమూహానికి మనము గాయత్రీ మంత్రము అనే అర్థాన్ని ఇచ్చుకుంటున్నాం మనం.

* ఇది కూడా గాయత్రీ మంత్రమే.

-- కాని ఇది మాత్రమే గాయత్రీ మంత్రము కాదు
అన్న తేడాను మనం జాగ్రత్తగా గమనించుకోవాలి.

**వేదమాత, దేవమాత, విశ్వమాత**

* గాయత్రీ మంత్రానికి మూడు అద్భుతమైనటువంటి విశేషణాలు ఇవ్వబడ్డాయి. ఆ మూడు అద్భుతమైనటువంటి విశేషణాలను మనం అర్థం చేసుకోవాలి అంటే "గాయత్రీ ఛందస్సు"ను అర్థం చేసుకోవాలి.

-- గాయత్రీ మంత్రంలో ఉన్నటువంటి "శబ్దాలను" కాదు.

ముందు ఆ గాయత్రీ మంత్రానికి ఇచ్చినటువంటి ఆ విశేషణాలను గురించి చెప్తాను నేను.

వేదమాత, దేవమాత, విశ్వమాత

ఇవి గాయత్రీ మంత్రానికి మన ఋషులు ఇచ్చినటువంటి విశేషణాలు.

వేదమాత - వేదాల యొక్క ఉద్భవ స్థానం, వేదమాత.

దేవమాత - దేవతలు అందరూ ఎక్కడ నుండి ఉత్పత్తి అయ్యారో,
ఆ స్థానము దేవమాత.

విశ్వమాత - ఈ సర్వము ప్రపంచము అంతా ఏ శక్తి అయితే ఆవరించి యున్నదో
ఆ శక్తి, విశ్వమాత.

**గాయత్రీ ఛందస్సును నేనే అన్న శ్రీకృష్ణుడు**

శ్రీకృష్ణుడు భగవద్గీతలో ఈ గాయత్రీ ఛందస్సు నేనే అన్నాడు.

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

అనేటటువంటి కేవలము ఒక 24 అక్షరాలకి లిమిట్ అయిపోయినటువంటి శక్తి కాదు, శ్రీకృష్ణుడి యొక్క శక్తి.



వేదాలు ఎక్కడ నుంచి అయితే ఉద్భవించాయో,
దేవతా శక్తులన్నీ ఎక్కడనుండి ఉద్భవించాయో,
ఈ సంపూర్ణ విశ్వము ఎక్కడ నుంచి అయితే ఉద్భవించియున్నదో
ఆ "గాయత్రీ ఛందస్సు" ను నేను అన్నాడు.

ఆ గాయత్రీ ఛందస్సును అర్థం చేసుకోవడానికి ముందు

* ఈ గాయత్రీ ఛందస్సు ఎక్కడ నుంచి ఉద్భవించినదో
ఆ శబ్దము గురించి మనం కొంచెం ఆలోచిద్దాం.

**ఓంకారము యొక్క వివేచనే గాయత్రీ మంత్రము**

* సృష్టే కాదు,
గాయత్రీ మంత్రమే కాదు,
అసలు ఈ సంపూర్ణ వ్యక్త, అవ్యక్త జగత్తు అంతా కూడా ఒకే శబ్దం నుంచి ఉద్భవించింది అని శాస్త్రాలు చెబుతున్నాయి.

ఓం

* ఈ ఓం అనేటటువంటి శబ్దం నుంచి ఈ సంపూర్ణ సృష్టి అంతా కూడా ఆవిర్భవించింది అని చెప్పుకుంటూ ఉంటాం.

-- ఈ ఓంకారము యొక్క వివేచనే గాయత్రీ మంత్రము.

**డిశెంబరు 7, 1995లో హిందూ పేపర్లో వచ్చిన ఓంకారముపై జరిగిన ప్రయోగ ఫలితాలు**

**ఎ) ఎయిడ్స్ వ్యాధి నివారణకు ఓంకారము**

డిశెంబరు 7వ తారీఖున హిందూలో ఒక ఆర్టికల్ పడింది. "వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్" బోస్టన్, అమెరికాలో ఒక మెడికల్ ప్రొఫెసర్ ఈ స్టేట్‌మెంట్

ఇచ్చాడు. డిశెంబరు 7వ తారీఖున హిందూలో పడింది. స్టేట్‌మెంట్ మీరు చూసుకోవచ్చు. చాలా విస్తృతంగా పడింది అది.

**ఆ ప్రొఫెసర్ ఏమని స్టేట్‌మెంట్ ఇచ్చాడు అంటే,**

ఎయిడ్స్ వ్యాధి నివారణ కొరకు ఓమ్‌మ్‌మ్‌మ్‌మ్‌మ్ అని వ్రాసాడు. ఓ వ్రాశాడు. తరువాత 7 మ కారాలు వ్రాశాడు అక్కడ పేపర్లో.

బోస్టన్ యూనివర్శిటీలో మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ ఒక మెడికల్ సెమినార్‌లో ఈ విషయాలు ఓపెన్‌గా బహిర్గతం చేశాడు.

అది హిందూ పేపర్లో వేశాడు. ఎయిడ్స్ వ్యాధి నివారణకు ఓం అనేటటువంటి శబ్దప్రవాహము చాలా సత్ఫలితాలను ఇచ్చుచున్నది.

**బి) పిల్లలు పుట్టడానికి ఓంకారము**

ఎయిడ్స్ వ్యాధి నివారణతో ఆగలేదు.

**ఆయన ఇంకా ఏం చెప్పాడు అంటే,**

ఇంఫెర్టిలిటి, పిల్లలు పుట్టకపోతే, ఇంక ఆ దంపతులకు పిల్లలు పుట్టరు అని డాక్టర్లు నిర్ధారణ చేసినటువంటి వంద మంది దంపతులు ఉంటే,

※ ఓం అనేటటువంటి శబ్దాన్ని ఉచ్చారణ చేసిన తరువాత వారిలో 40 శాతం మందికి 6 నెలల లోపులో సత్ఫలితాలు కనిపించాయి.

ఈ ప్రయోగ ఫలితాన్ని కూడా ఆయన వివరించాడు.

**సి) హాస్పిటల్ ఖర్చు తగ్గిస్తున్న ఓంకారము**

ఇంకొక ప్రయోగ ఫలితాలను కూడా ఆయన తెలియజేశాడు. "మేము అనేక మెడికల్ ఇన్‌స్టిట్యూట్స్ రన్ చేస్తున్నాము......."

ఎల్లోపతి వైద్య విధానంలో మందులకి ఎంత ఖర్చు అవుతుందో



అందరికి తెలిసిన విషయమే. మనకు ఇక్కడ ఎంత ఖర్చవుతుందో దానికి 20, 30 రెట్లు విదేశాలలో ఎక్కువ ఖర్చు అవుతుందట. అక్కడి ఖరీదు అది.

అందుచేత మా స్నేహితులు అమెరికా నుంచి వచ్చినపుడు ఇక్కడి నుంచి యాంటి బయాటిక్స్ ఓ మూడు వందలు, ఐదు వందల ప్యాకెట్లు కొనుక్కెళ్లారు వాళ్ళు.

**ఈ మెడికల్ బిల్స్ గురించి ఆయన ఏమని చెప్పాడు అంటే,**

ఈ ఓం అనేటటువంటి శబ్దాన్ని మా హాస్పటల్స్‌లో ఉచ్చారణ చేయించినప్పుడు మెడికల్ బిల్స్ 36 శాతం తగ్గింది అని.

కేవలము ఓం అనే శబ్దము వలన పై ప్రయోజనాలు సిద్ధిస్తున్నాయి.

మన ఋషులు చెప్పింది మనం వినకపోయినా, ఆధునిక శాస్త్రజ్ఞులు వైద్యవిద్యలో పారంగతులు అయినటువంటి వాళ్ళు తమ ప్రయోగ ఫలితాల్ని అందిస్తున్నారు. రీసెంట్‌గా బోస్టన్‌లో జరిగిన సెమినార్‌లోని ఈ విషయాలను డిశెంబర్‌లోని హిందూ పేపర్లో వేశారు.

## గాయత్రీ మంత్రమే పరశువేది, కల్పవృక్షము, కామధేనువు

ఓంకారము యొక్క వివేచనని అర్థం చేసుకుని, ఈ వేదమాత, దేవమాత, విశ్వమాత అనే పదాలను కనుక మనం అర్థం చేసుకుంటే, ఆ గాయత్రీ మంత్రమే మనకి మూడు రకాలుగా ఉపయోగపడుతుంది అని ఋషులు చెప్తూవుంటారు.

"పరశువేది" అని ఒకటి,
"కల్పవృక్షము" అని ఇంకొకటి,
"కామధేనువు" అని ఇంకొకటి.

ఈ మూడు పదాలు మనం చాలా తరచుగా వాడుతూ ఉంటాం.

① పరశువేది అంటే ఇనుముని కనుక దానితో ముట్టిస్తే,
పరశువేదితో ముట్టిస్తే ఇనుము బంగారంగా మారిపోతుంది.

② కల్పవృక్షము!
ఆ చెట్టు క్రింద కూర్చుని మీరు ఏదైనా ఆలోచనలు ఆలోచిస్తే,
ఆ కోరికలు సఫలం అవుతాయి. తక్షణమే అవి ఫలితాల్ని ఇస్తాయి.

③ కామధేనువు!
ఈ కామధేనువు యొక్క పాలును త్రాగిన వాడికి అన్ని కోరికలు సిద్ధిస్తాయి.

ఈ పదాలు మనకు చాలా వాడుకలో ఉన్నాయి.

**కాని ఋషులు చెప్పిన మాటలు ఏమిటంటే,**

దేనిని అయితే మనం పరశువేది అంటున్నామో,
దేనిని అయితే మనం కల్పవృక్షం అంటున్నామో,
దేన్ని అవుతే మనం కామధేనువు అంటున్నామో.
అది ఈ గాయత్రీ మంత్రమే.

ఈ గాయత్రీమంత్రానికి అంత విస్తృతమైనటువంటి ఫలితాలు, లాభాలు చెప్పబడ్డాయి. మన వేద సంస్కృతిలో చెప్పబడ్డాయి.

ఎందుకు చెప్పబడ్డాయి అవి? ఆ చెప్పటానికి వెనకాతల ఆధునిక విజ్ఞాన పరంగా మనకి ఈనాడు చెబుతున్నటువంటి శాస్త్ర విజ్ఞానపరంగా ఏమైనా నిరూపణను, ఏమైనా ప్రూఫ్స్ సాక్ష్యాలు మనం సంపాదించగలమా అంటే,

అనేక సాక్ష్యాలు సంపాదించబడుతున్నాయి ఈ కాలంలో.

ఒకటి కాదు రెండు కాదు అనేక గ్రంథాలు వ్రాయవచ్చు మనం ఈ గాయత్రీ మంత్రం యొక్క సత్ఫలితాలను గురించి.



## పండిత గోపీనాథ్ కవిరాజ్

గాయత్రీ మంత్రము యొక్క సత్ఫలితాలను గురించి ఆ గ్రంథాలు వ్రాసే ముందు మన భారతదేశంలోనే జరిగినటువంటి కొన్ని సంఘటనలను చెబుతాను నేను.

చిన్నప్పుడు నేను కాశీలో ఉంటున్నప్పుడు మా తాతగారితో పాటు ఒక వ్యక్తి దగ్గరకు వెళుతూ ఉండేవాడిని. అప్పుడు నాకు ఎనిమిదేళ్ళో, తొమ్మిదేళ్ళో.

ఒక పెద్ద హాలు, చాలా పెద్ద హాలు. ఆ హాలు నిండా బాగా ఎత్తుగా పుస్తకాలు దుమ్ముకొట్టుకుపోయి ఉండేవి. అక్కడెక్కడో ఆ పుస్తకాల మధ్యన చాలా పెద్ద తలకాయ ఉండేది. నిజంగా చాలా పెద్దతలకాయే, వాచిపోయినట్టు ఉండేది. పెద్ద పెద్ద గుడ్లు ఉండేవి.

భయపడ్డాను మొదటిసారి ఆ వ్యక్తిని చూసినప్పుడు.
పుస్తకాలలో ఆ తల మాత్రమే కనిపించేది.

మీలో చాలా మంది ఆ వ్యక్తి పేరు వినివుంటారు. భారతదేశంలో తాంత్రిక జగత్తులో మళ్ళీ అటువంటి మేధావి పుట్టలేదు అని చెప్తూవుంటారు. గోపీనాథ్ కవిరాజ్. పండిత గోపీనాథ్ కవిరాజ్ అని ఆయన పేరు.

అక్కడికి వెళ్ళినప్పుడు తాతగారు, ఆయన మాట్లాడుకుంటూ ఉంటే, చిన్న కుర్రవాడిని కదా నేను, బయట పచార్లు చేస్తూ ఉండేవాడిని.

## "ఏ సెర్చ్ ఇన్ సీక్రెట్ ఇండియా" పుస్తకంలో గాయత్రీ మంత్రపు అద్భుతాల వర్ణన

పాల్ బ్రంటన్ అనేటటువంటి ఒక విదేశీ జర్నలిస్ట్ భారతదేశంలో తను పొందిన ఆధ్యాత్మిక అనుభూతులను వివరిస్తూ ఆయన వ్రాసినటువంటి "ఏ

సెర్చ్ ఇన్ సీక్రెట్ ఇండియా" అనేటటువంటి పుస్తకంలో ఈ పండిత గోపీనాథ్ కవిరాజ్ యొక్క గురువుగారు స్వామి విశుద్ధానంద గురించి చర్చించాడు.

ఆ పుస్తకం చదివిన తరువాత నాకు అప్పుడప్పుడు మా తాతగారు, పండిత గోపినాథ్ కవిరాజ్ మాట్లాడుకున్న విషయాలకి, అతను వ్రాసినటువంటి విషయాలకి మధ్య సామరస్యం కుదిరింది.

సామరస్యం కుదరడమే కాకుండా గాయత్రీ మంత్రంతో చేయగలిగేటటు వంటి అద్భుతాలు నిజంగా ఎలా జరిగాయో అనేది అందులో వర్ణింపబడి ఉన్నది.

***పాల్ బ్రంటన్ అనే ఈ జర్నలిస్టు భారతదేశానికి రావడానికి గల కారణం ఏమిటంటే,***

భారతదేశంలో యోగులు ఉన్నారు, వాళ్ళు చాలా అద్భుతాలు చేయ గలరు అనే విషయంలో ఎంత నిజం వుంది అనేది తెలుసుకోవటానికి వాళ్ళ అడ్మినిస్ట్రేషన్ పంపించింది.

అతను భారతదేశానికి వచ్చి తీసెర్చి మొదలు పెట్టాడు. చాలామంది యోగుల్ని కలుసుకుంటూ, కలుసుకుంటూ కాశీకి వచ్చాడతను.

కాశీకి వచ్చిన తరువాత ఆ రోజుల్లో కాశీలోనే ఉంటున్న స్వామి విశుద్ధా నంద సరస్వతిని కలుసుకున్నాడు.

స్వామి విశుద్ధానంద సరస్వతిని కలుసుకుని "భారతీయ ఆధ్యాత్మిక జగత్తులో చాలా గొప్ప విషయాలను గురించి విన్నాను, వింటున్నాను. వాటిలో ఎంత సత్యముందో నాకు తెలుసు కోవాలని ఉంది. అందులో ఏవైనా మీరు కొన్ని చేసి చూపించగలరా?" అని అంటే,

"దానికేముందయ్యా, నేను తప్పని సరిగా చూపిస్తాను" అన్నాట్ట ఆయన.

కాశీకి మీలో ఎవరైనా వెళ్ళుంటే మీరు చూసి ఉంటారు, చాలా సన్నటి



గల్లీలు, రోడ్లు ఉండవు. రాళ్ళు పరచి ఉంటాయి. ఎదురుగుండా ఒక ఆవు వస్తూ ఉంటే మీరు వెళ్ళటానికి స్థలం ఉండదు. మీరు ప్రక్కనున్న ఇంట్లోకి దూరాలి. అంత సన్నటి గల్లీలు ఉంటాయి.

ఆ సన్నటి రోడ్లలో విశ్వనాథ్ గుడికి దగ్గరగావున్న ఒక ఇంటికి ఈ స్వామి విశుద్ధానంద సరస్వతి వస్తూవుండేవారు.

పైన ఒక చిన్న హాలు ఉండేది.

శిష్యులు హాలుని తుడుస్తూ ఉండేవారు.

సాధారణంగా భారతీయ సాంప్రదాయంలో, ముఖ్యంగా కాశీలో ఏమిటి అంటే, ప్రతీ ధూళి కణము కూడా చాలా పవిత్రంగా చూస్తారు. అందుచేత గది ఊడ్చిన తరువాత వచ్చినటువంటి ధూళిని బయట పారబోయరు. సాయంత్రం పూట తీసుకెళ్ళి గంగలో కలిపేస్తూ ఉంటారు.

చాలా మందికి కాశీలో ఈ అలవాటు ఉంది. అక్కడున్న ధూళి కూడా చాలా పవిత్రమైనది. అందుచేత బయట పారబోయమని చెప్పి ఒక మూల పెట్టి సాయంత్రం అలా గంగ వద్దకు వెళ్ళినప్పుడు గంగలో కలిపేస్తారు.

**స్వామి విశుద్ధానంద సరస్వతి సూర్యకిరణాలతో**
**పాల్ బ్రంటన్‌కి చూపించిన అద్భుతాలు**

ఎ) మట్టిని నీలము (రత్నము) గా మార్చుట

పాల్ బ్రంటన్ విశుద్ధానంద సరస్వతిని అడిగినప్పుడు గదిలో ఊడ్చి పెట్టిన దుమ్ము ఒక మూల ఉంది.

"ఆ మట్టి తీసుకురా!" అన్నాడు.

ఆ మట్టి తీసుకొచ్చాడు.

ఈ విశేషాలు మీకు ఇందాక నేను చెప్పిన పుస్తకంలో కనిపిస్తాయి. "ఎ సెర్చ్ ఇన్ సీక్రెట్ ఇండియా" పాల్ బ్రంటన్ వ్రాసినది.

కుడి చేత్తో ఆ మట్టిని పట్టుకుని ఒక మేగ్నిఫైయింగ్ గ్లాస్, భూతద్దం, సూర్యకిరణాలను ఏకత్రితం చేయడానికి వాడే ఆ లెన్స్‌ని పట్టుకుని ఆ మట్టి మీద పెట్టాడు. మెల్లిగా ఆ మట్టి నీలంగా మారింది.

నీలము అనేటటువంటి రత్నముగా మారింది.

"ఏమయ్యా చాలా?" అన్నాడు.

**ఆ మట్టిని రత్నముగా, నీలముగా ఎందుకు మార్చాడు అంటే,**

ఈ పాల్‌బ్రంటన్ అనేటటువంటి వ్యక్తి రత్నాలలో, ఆ నీలము అనేటటువంటి రత్నము యొక్క స్పెషలిస్ట్, విశేషకుడు.

ఈ విషయం ఆయనకు ఎలా తెలిసిందో మరి, ఆ మట్టి మీద సూర్యకిరణాలు ప్రసరింపజేసి ఒక పెద్ద రత్నంగా మార్చాడు.

### బి) చనిపోయిన పావురాన్ని బ్రతికించడం

"ఇంకా ఏమి చేయగలరండి ఈ సూర్య కిరణాలతో?" అన్నాడు.

"ఒక పావురాన్ని తీసుకురా!" అన్నాడు విశుద్ధానంద సరస్వతి.

పావురాన్ని తీసుకువచ్చాడు.

ఆ పావురం మెడ విరగొట్టి క్రింద పడేశాడు. ఆ పావురాన్ని చంపేసి క్రింద పడేశాడు. పడేసి "ఒకసారి చూసుకో దాన్ని!" అన్నాడు విశుద్ధానంద సరస్వతి.

"చచ్చిపోయింది" అన్నాడు పాల్ బ్రంటన్.

"గ్యారంటీయా, మళ్ళా నేను ఏదో చేశానంటావేమో!" అన్నాడు.

"లేదు సార్! ఖచ్చితంగా ఈ పావురం చచ్చిపోయింది"



మళ్ళా భూతద్దం!

మళ్లా ఆ పావురం మెడ మీద పెట్టాడు.

పావురం బ్రతికింది.

### సి) ఇంగ్లాండులో మాత్రమే పూసే పుష్పాల యొక్క సువాసన జేబురుమాలపై తీసుకురావటం

"ఇంకా ఏం చేయగలరు సార్?" అన్నాడు.

"ఇంకా ఏం చేయమంటావయ్యా!
మట్టిని మాణిక్యంగా మార్చాను. రత్నాలుగా మార్చాను.
చనిపోయినటువంటి జంతువును బ్రతికించాను.
ఇంకా ఏం కావాలి నీకు?" అని అన్నాట్ట.

"లేదండి ఇంకా ఏమైనా ఉంటే చూపించండి!" అన్నాట్ట.
"అయితే నీ జేబు రుమాలు తియ్యి!" అన్నాడు విశుద్ధానంద సరస్వతి.

జేబురుమాలు తీసాడు.
తీసిన తరువాత "ఏమి చేయమంటావు?" అని అడిగాడు.

పాల్ బ్రంటన్ భారతదేశంలో లేనటువంటి, ఇంగ్లాండులో మాత్రమే పూసేటటువంటి ఒక పుష్పము యొక్క పేరు చెప్పి,

"ఆ పుష్పము యొక్క సువాసన దీని మీద తీసుకురాగలరా?" అన్నాడు.
"ఇంతేనా!" అన్నాడు.

మళ్ళీ భూతద్దం.
మళ్ళీ సూర్యకిరణాలు.

ఆ సువాసన వచ్చింది.

ఆ విధంగా ఆ జేబురుమాలు నాలుగు కార్నర్స్‌లో నాలుగు రకాలైనటు వంటి భారతదేశంలో లభించనటువంటి పుష్పాలయొక్క సువాసన విశుద్ధానంద సరస్వతి తీసుకొచ్చి నాకు చూపించాడు, అవి పదేళ్లు అయిన తరువాత కూడా ఇప్పటికి ఆ సువాసనలు అలాగే ఉన్నాయి, చెక్కు చెదరలేదు అని "ఎ సెర్చ్ ఇన్ సీక్రెట్ ఇండియా" అనే పుస్తకంలో పాల్ బ్రంటన్ వ్రాశాడు.

**సూర్యకిరణాలతో ధునీవాలాబాబా చేసిన అద్భుతాలు**

సూర్య కిరణాలు, ఏ సూర్య కిరణాల గురించి అయితే మనం ఇప్పుడు మాట్లాడుకుంటున్నామో, ఏ సూర్యకిరణాల గురించి ఈ గాయత్రీ మంత్రం చెప్పబోతుందో అది ఏ విధంగా పనికొస్తుందో చేయగలిగేటటువంటి వ్యక్తులు అప్పుడే కాదు, తరువాత కూడా ఉన్నారు.

ఇప్పుడు నేను చెప్పబోయే వ్యక్తి పేరు మీలో చాలా మంది వినుండొచ్చు. నర్మదానది ఒడ్డున 1840 ఆ ప్రాంతాలలో ఆయన తిరుగుతూ ఉండేవారు.

నర్మదానది ఒడ్డున ఇసుకలో మామూలుగా తిరుగుతూ ఉండేవాడు. బట్టలు ఎక్కువగా ఉండేవికాదు. మహా ఉంటే ఒక గోచీ ఉండేదేమో! అంతే. లేకపోతే అదీ ఉండేది కాదు. ఒక అవధూత లాంటి వ్యక్తి ఆయన.

ఎ) ఇసుకను బంగారు కణికలుగా మార్చటం

ఆయన నర్మదానది ఒడ్డున తిరుగుతూ ఉంటే ఎవరైనా వచ్చి "మా అమ్మాయికి పెళ్ళి చేయలేకుండా ఉన్నాను, మాకు డబ్బులకు చాలా ఇబ్బందిగా ఉంది" అంటే ఇసుక తీసేవాట్ట.

ఇసుక తీసి చేతిలో పోస్తే,

అవి బంగారు కణికలుగా మారిపోయేవి.

పెళ్ళిళ్ళు జరిగేవి.



బి) శరీరాన్ని సమాధి చేసిన తరువాత మళ్ళీ అదే శరీరంతో బయట తిరగటం

కొన్ని సంవత్సరాలు అలా జరిగింది, ఆయన శరీరం వదిలేశాడు. అక్కడ ఉన్నటువంటి బ్రిటీష్ అధికారులు ఆయనకి సమాధి కట్టించారు.

సమాధి కట్టించేసి శరీరాన్ని అందులో పూడ్చిపెట్టిన తరువాత ఓ నాలుగైదు రోజులు అయిన తరువాత ప్రక్క గ్రామంలో ప్రత్యక్షమయ్యాడు ఆయన. అదే వ్యక్తి, మళ్ళా అదే రూపము. మళ్ళీ మొదలు.

"స్వామి!"

"ఏమి కావాలయ్యా?"        ఇదుగో.

మట్టి తీసి ఇవ్వడమే, అంతకంటే ఇచ్చేదేమీ లేదు అక్కడ.

ఇప్పుడు నేను చెప్పిన అద్భుతాలన్నీ మనమందరం కూడా చేయాలని ఖచ్చితంగా మనకి కూడా కోరిక ఉంటుంది.

కాని ఏ శాస్త్రాన్ని అయినా నేర్చుకోవాలి అంటే, శ్రమ పడాలి.

ఉత్తినే కూర్చుని నేను కళ్ళు మూసుకుని ఇంక నేను ఏమి చెయ్యను అన్నీ వచ్చేయాలి అంటే అంత సులభంగా యోగవిద్య రాదు.

**ప్రపంచంలో సూర్యుడు దగ్గర మాత్రమే యోగవిద్య దొరుకుతుంది**

భగవద్గీతలో నాలుగవ అధ్యాయంలో ఈ జ్ఞానము గురించి చెబుతూ నిజమైనటువంటి యోగవిద్య ప్రపంచంలో ఒక్కడి దగ్గరే దొరుకుతుంది. ఇంక మీరు అనవసరంగా ప్రతీ చోటకీ వెళ్లకండి.

భగవద్గీత ఈ విషయాన్ని ప్రమాణంగా చెబుతోంది.

ఏమని చెబుతున్నాడు,

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్
వివస్వాన్ మనవే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్. (భ.గీ. 4-1)

ఏవం పరమ్పరాప్రాప్తమిమం రాజర్షయో విదుః
స కాలేనేహ మహతా యోగో నష్టః పరన్తప. (భ.గీ. 4-2)

ఈ యోగాన్ని, ఈ యోగవిద్యను మొట్టమొదట నేను సూర్యుడికి చెప్పాను. కాలక్రమంలో ఈ యోగవిద్య నాశనమై పోయింది.

నాశనమైపోయిన ఈ యోగవిద్యను మళ్ళా పైకి తీసుకురావాలి.

### గాయత్రీ జపయజ్ఞం ద్వారా మళ్ళా తిరిగి యోగవిద్య

తిరిగి ఈ యోగ విద్యను మీరు పైకి తీసుకురావాలి అంటే,
ఎక్కడ నుంచి తీసుకువస్తారు?

గాయత్రీ ఛందస్సు ద్వారా మాత్రమే మీరు తీసుకురావాలి.
గాయత్రీ ఛందస్సు నేను అన్నాడు శ్రీకృష్ణుడు.

ఆ యోగాన్ని మళ్ళా మనం అర్థం చేసుకోవాలి అంటే ఎక్కడికి వెళ్ళక్కర లేదు. గాయత్రీ ఛందస్సును జపయజ్ఞం ద్వారా చేయండి అని భగవద్గీత చెప్తోంది.

గాయత్రీ మంత్ర జపాన్ని కనుక మీరు చేయగలిగితే,
యజ్ఞానాం జపయజ్ఞోస్మి, ఇంక మీరు ఎక్కడికీ వెళ్ళక్కరలేదు.

అందుచేత ఆ జపము అనేటటువంటి యజ్ఞము మనము చేస్తే,
ఈ గాయత్రీ ఛందస్సులో ఉన్నటువంటి సూర్యకిరణ విజ్ఞానాన్ని,
ఓంకారం యొక్క వివేచన అయినటువంటి గాయత్రీ మంత్రము మనకు అందజేస్తుంది.

※※※



## సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | ఆత్మకథ | 240.00 |
| 2. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 320.00 |
| 3. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు - 3 భాగాలు | 750.00 |
| 4. | పరివ్రాజకుల కరదీపిక | 180.00 |
| 5. | నవయుగ సాహిత్యము | 180.00 |
| 6. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 140.00 |
| 7. | రహస్య జ్యోతిర్విద్య | 60.00 |
| 8. | గహనా కర్మణో గతిః | 50.00 |
| 9. | ప్రాక్టికల్ థియాసఫీ | 50.00 |
| 10. | పథ్యములు - అపథ్యములు | 50.00 |
| 11. | ఆహారాన్ని అమృతంగా మార్చండి | 40.00 |
| 12. | టైమ్ మేనేజ్‌మెంట్ | 25.00 |
| 13. | విశిష్ట యోగసాధనలు - 1 | 25.00 |
| 14. | విశిష్ట యోగసాధనలు - 2 | 30.00 |
| 15. | కుబేర ముద్ర | 30.00 |

**ప్రతులకు :**

| | | |
|---|---|---|
| ✧ గురు సీతారామ్ | కొమటిగుంట | 90106 47325 |
| | హైదరాబాద్ | 90106 47325 |
| ✧ శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె | 90309 80315 |
| ✧ శ్రీమతి కె. సౌజన్య | విశాఖపట్నం | 98858 74477 |